స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి





# జమీన్‌రైతు




సంపుటి : 78 సంచిక 10 9-3-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

# వైఎస్ - కెకెల మధ్య జగడం!

పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావుకు, ముఖ్యమంత్రికి మధ్య సంబంధాలు ఉప్పులో నిప్పు వలె మారాయని అభిజ్ఞ వర్గాల భోగట్టా. కెకెను ఆ పదవిలో



కూర్చోబెట్టింది రాజశేఖరరెడ్డి. తన చెప్పు చేతలలో వుంటాడనే నమ్మకంతో తెచ్చి పెట్టుకున్నారాయన. కానీ, వీధిలో తగువులు ఇంట్లోకి తేవడం తప్ప, సుఖంగా గడిచిన రోజులు లెక్క పెట్టుకోవచ్చు. కెకె ఎప్పుడేమి మాట్లాడుతాడో ఎవరికీ ఊహకు అందదు; ఆయన మాట్లాడే మాటలను అర్థం చేసుకోవడం మరీ కష్టం. ఆ వాచాలత్వంతోనే కరీంనగర్ ఉపఎన్నిక ఉపద్రవం కొనితెచ్చాడు. అది కల్గించిన చెడు ప్రభావం నుంచి ముఖ్యమంత్రి ఇప్పటికీ కోలుకోలేక పోతున్నాడు. చచ్చి శవమైందనుకున్న తెలంగాణ వుద్యమానికి ఊపిరి పోసింది ఆ ఉపఎన్నిక. ఆ దినం నుంచే, కెకెను ఏదో ఒక నెపంతో సాగనంపడం సమంజసం అన్న ఆలోచన ముఖ్యమంత్రిలో వుంది. కానీ వీలు కాలేదు. ఇదే సమయంలో కేశవరావు ఢిల్లీ రాజకీయాలలో తన స్థానం సుస్థిరం చేసుకుంటూ వస్తున్నాడు. రాజ్యసభ సభ్యత్వం దక్కిననాటి నుంచి ఆయన తీరే మారిపోయింది. తాను ఒకరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి బ్రతకడం లేదని రుజువు చేయడానికి ఏ అవకాశాన్నీ వదలి పెట్టడం లేదు.

తాజాగా శాసనమండలి అభ్యర్థిత్వాల విషయంలో ముఖ్యమంత్రికి తలపోటు సృష్టించాడు కెకె. ముఖ్యమంత్రితో సంబంధం లేకుండా తన జాబితా అంటూ ఒక దాన్ని అధిష్టానానికి సమర్పించడం ఒక తలనొప్పి అయితే, ఆ జాబితాలో పేరు ఎక్కించడానికి రేటు పెట్టి బేరాలాడడం మరీ పెద్ద చీకాకుగా మారింది. శాసనమండలి టిక్కెట్ కావాలని తన వద్దకు వచ్చిన వారిని 3 నుంచి 5 కోట్ల వరకు డిమాండ్ చేశారట ఆయన. అది అధిష్టానం చెవిన కూడా పడింది. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవలసి వచ్చింది. తనతో పోటీగా కెకె కూడా ఒక జాబితా పట్టుకుని టిక్కెట్ల కోసం ఎఐసిసిలో లాబీ చేయడం వైఎస్‌కు సుతరామూ నచ్చడం లేదు. ఆయన్ను ఏదో ఒక రకంగా నియంత్రించకుంటే ముందు ముందు ఇంకా చాలా సమస్యలు వస్తాయని భయపడుతున్నారు ముఖ్యమంత్రి. కరీంనగర్ ఉపఎన్నిక సమయంలో ముగించవలసిన ముచ్చటకు ఇప్పుడైనా స్వస్తి పలకక తప్పదనే భావనలో వున్నారాయన. రేపటి అసెంబ్లీ సమావేశాల తర్వాత ఎప్పుడైనా కెకె ఉద్వాసనకు పావులు కదపడం ఖాయం అని పరిశీలకుల అభిప్రాయం.

> **కేశవరావు వేలితోనే ఆయన కన్ను పొడవడానికి వైఎస్ పన్నాగం**

అయితే కెకె ఇప్పుడు ముఖ్యమంత్రి అనుకున్నంత బలహీను డేమీ కాదు. వైఎస్ పోకడ నచ్చని వారందరినీ తన అక్కున చేర్చుకోవ డంలో ఆరితేరిపోయి వున్నాడు. ఢిల్లీలోని కేంద్ర మంత్రుల దగ్గర నుంచి, రాష్ట్రంలోని అసమ్మతి ఎమ్మెల్యేల వరకు అందరితో లోపాయికారీ సంబంధాలున్నాయి. పైకి జోకర్ వలె కన్పించినా లోలోపల రాజకీయం నేర్చిన మేధావిగా తనను తాను రుజువు చేసుకొంటున్నాడు. తనను తాకడానికి ప్రయత్నం చేస్తే, బిసిలకు అన్యాయం జరుగుతున్నదని గోల పెట్టగల సమర్థుడు. మరొక ప్రక్క తెలంగాణవాదాన్ని కూడా రెచ్చగొట్టగల చతురుడు. అందువల్ల కెకెను తప్పించడం ముఖ్యమంత్రికి అంత సులభమేమీ కాదు. ఆ సంగతి ఆయనకూ తెలుసు. కెకె వేలితో కెకె కన్నే పొడవడానికి వైఎస్ పన్నాగం రచిస్తున్నాడని వినికిడి. గాంధీభవన్‌లో జరిగే వసూళ్ల కార్యక్రమం; శాసనమండలి టిక్కెట్లకు బేరం పెట్టడం వంటి ఆరోపణలను వాడుకోవడానికి ముఖ్యమంత్రి శిబిరం రంగం సిద్ధం చేస్తున్నది.



# చంద్రబాబు తీరు మారలేదు

ఏకఛత్రాధిపత్య పాలనాధికారం నుంచి, నగుబాట్ల పాలయ్యే ప్రతిపక్ష స్థానానికి వచ్చిన తెలుగుదేశం అధినేత చంద్రబాబులో ఏ మాత్రం మార్పు రాలేదని ఆ పార్టీ సభ్యులు గోడు గోడుమంటున్నారు. శాసనమండలి ఎన్నికలకు అభ్యర్థిత్వాల నిర్ణయంలో ఆయన అనుసరించిన వైఖరి పార్టీలో తీవ్రమైన అసంతృప్తికి దారి తీస్తున్నది. ఈ మూడేళ్లలో వైఎస్ రాజశేఖరరెడ్డి జరుపుతున్న దాడుల నుంచి పార్టీని రక్షించుకునే కార్యక్రమాలు ఒక ప్రక్క చంద్రబాబుపై చల్లే బురదను కడగడానికి మరొక ప్రక్క చిత్తశుద్ధితో పనిచేస్తున్న వారిని ప్రక్కన పెట్టి, ఏ రోజు కూడా పార్టీ ముఖం చూడని వారికి అవకాశం ఇవ్వడాన్ని నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు.

హైదరాబాద్ పాతనగరం ముస్లిం నేత మస్కటికి టిక్కెట్ ఇచ్చారాయన. మస్కటి, కోట్లకు పడగలెత్తిన కుబేరుడు. ఆయన పూర్వీకులు సౌదీ అరేబియా నుంచి వలస వచ్చి ఇక్కడ స్థిరపడ్డారట. చాలాకాలం ఆయన మజ్లిస్ ఒవైసి అనుచరుడిగా వుండినాడు. వ్యక్తిగత విభేదాలతో ఆ పార్టీ వదలి తెలుగుదేశంలో చేరాడు. అయితే ఆయనకు దిగువ స్థాయి ముస్లింలతో కూడా సంబంధాలు లేవు. ఊహకు కూడా అందనంత సంపన్నుడు కాబట్టి, ఒక విధమైన రాజసంతో బ్రతకడం అలవాటు. సాధారణ ముస్లింలు ఆయన చెంతకు కూడా వెళ్లలేరు. పార్టీ కార్యకర్తల సంగతి చెప్పనే పనిలేదు. ప్రతిపక్ష పాత్ర పోషించే సమయంలో, నోరు తెరిచి

కొరవ 6వ పేజీలో

## అయ్యో పాపం చక్రపాణి

శాసనమండలి ఎమ్మెల్యే నియోజక వర్గం అభ్యర్థిత్వాల జాబితాలో చక్రపాణి, కంతేటి సూర్యనారాయణ రాజుల పేర్లు అదృశ్యం కావడం కాంగ్రెస్ వర్గాలలో తీవ్రమైన విస్మయం కల్గిస్తున్నది. శాసనమండలి ప్రతిపాదన ఆచరణ రూపం ధరించడానికి రెండేళ్ల పాటు శ్రమించిన కాంగ్రెస్‌వాదులు వీరిద్దరూ. కంతేటికి ఢిల్లీలో వుండే పరిచయాలు, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని, శాసనమండలి బిల్లు తయారీలో హోంమంత్రిత్వ శాఖను తొందర పెట్టడం, ఆ తర్వాత పార్లమెంటులో వివిధ పార్టీల మధ్య సమన్వయం బాధ్యతలను అప్పచెప్పాడు ముఖ్యమంత్రి. నీకు వేరే పనంటూ వుండకూడదు, ఎంత త్వరగా వీలైతే, అంత త్వరగా శాసనమండలి ఏర్పాటు జరిగేట్లు చూడు అని చెప్పాడట. దానితో ఆయన రెండేళ్ల పాటు ఢిల్లీలో అది పనిగా తిరిగాడు. ఫైళ్లు ఎక్కడ వుంటే అక్కడి అధికారుల ప్రాణం తోడి, కదిలించాడు. చక్రపాణికి కూడా రాష్ట్రంలో ఈ బిల్లు రూపకల్పన, ఎవరెవరికి ఓటు ఇవ్వాలి, ఏయే రాష్ట్రాలలో ఏ పద్ధతి అమలులో వుంది వంటి సాంకేతిక అంశాలు, న్యాయపరమైన విషయాలను సేకరించే పని చక్రపాణికి అప్పచెప్పారు ముఖ్యమంత్రి. అందువల్ల వీరిద్దరికీ శాసనమండలి సభ్యత్వం ఖాయం అని భావించారు అందరూ. కొత్త శాసనమండలి ఛైర్మన్‌గా చక్రపాణిని నియమిస్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ, చివరికి వచ్చేసరికి ఇద్దరికీ టిక్కెట్లు నామం పెట్టారు. రాజకీయాలలో ఎప్పుడేమి జరుగుతుందో ఊహించలేమనేందుకు నిదర్శనం ఇది.



## 70 ఏళ్ల క్రితం ఈ వారం

### బుచ్చిలో రాళ్ల వర్షం - గోపాలరెడ్డికి ప్రమాదం తప్పింది

బుచ్చి సోరులు గోపాలరెడ్డి గారు తదితర కాంగ్రెసు అభ్యర్థులకు 26తేది రాత్రి వుత్సవం చేశారు మహావైభవంగా. తూర్పువీధికి రాగానే రాళ్లవర్షం కురిసింది. ఒక రాయి గోపాలరెడ్డి గారి కణతకు సూటిగా విసరబడినది. ఒక అంగుళములో తప్పిపోయినది లేకున్న ప్రమాదమగు దెబ్బ తగిలియుండవలసినది. వుత్సవంలో మరికొందరికి దెబ్బలు తగిలినవి. ఒకరి చేతివ్రేళ్లు నలిగిపోయినవి. ఒకరి తలమీద మంచి దెబ్బ. ఆ

**5-3-1937**

పేజీలు: 8 వెల: 0-1-0

విసరబడిన రాళ్ల ఆ పరిస్థితులు గమనించిన దుండగ్రీండ్రు దురుద్దేశముతో ఈ రౌడీజమునకు దిగినట్లు ఊహింప తగియున్నది.

### అఖండమైన నెల్లూరు జిల్లా కాంగ్రెసు విజయము

తరతరముల నుండి పాదుకొన్న జమీందారీ మహావృక్షమును కూకటి వేళ్లతో గూడ పెకలింపగల్గినందుకు జిల్లా జమీన్ వ్యవసాయకులను కార్మికులను అభినందించుచున్నాము. ప్రజల యందవున్నచో అచంచలమైన దేశభక్తులు పేదవారైనను ధనసంబంధమైన పలుకుబడి లేకున్నను విశేషము వెచ్చింపకున్నను ప్రజలకు ద్రోహం చేయు కుబేరులనైన నవలీలగ నోడింపగలరనుటకు నెల్లూరు జిల్లా యందలి విజయములు, ముఖ్యంగా బత్తెన పెరుమాళ్లు నాయుడు, బద్దెపూడి వెంకట నారాయణరెడ్డి, ఓరుగంటి వెంకటసుబ్బయ్య, కమతం షణ్ముగం గార్ల గెలుపు ప్రబల నిదర్శనము. ప్రజాభిప్రాయములను తృణీకరించుట మహా ప్రవాహమునకు ఎదురీదుటయని రామచంద్రారెడ్డి గారి ఓటమి స్పష్టపరచినది. తుఫాను వలె కొట్టుకొని వచ్చుచున్న కాంగ్రెసు వుప్పెనకు అడ్డు నిలుచుట ప్రమాదమని ఇతర పార్టీల వారు గ్రహించుట స్వరాజ్య పోరాటములను సుకరమొనర్చినవి.

## ధరలెందుకు పెరుగుతున్నాయి

మూడు ఉత్తరాది రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ధరల పెరుగుదలే కారణమని సోనియా గాంధీ ప్రకటించారు. ఆమె అభిప్రాయం తప్పో ఒప్పో అన్న చర్చ చేయదలచడం లేదు. కానీ ప్రజల జీవితాలను ధరలు ఏ తీరులో ప్రభావితం చేస్తాయో కాంగ్రెస్ అధినేత్రికి అర్థం కావడం ఒక్కటే ఇక్కడ గమనించవలసిన విషయం. ధరల పెరుగుదల సాధారణ మార్కెట్ ఒడిదుడుకులకు అనుగుణంగా జరిగి వుంటే, సోనియాగాంధీకి కానీ, మరొకరికి కానీ ఆ విషయం అర్థం కావలసిన అవసరం ఎంతమాత్రం లేదు. కానీ ప్రస్తుతం దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు భరించరాని తీరులో పెరిగి పోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కారణమన్నది నిజం. ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ నిఖార్సైన రాజకీయవాది. నిజాయితీ పరుడైన ప్రజా నాయకుడు. ప్రపంచం యావత్తూ ప్రశంసించే ఆర్థిక శాస్త్రవేత్త. అయితే ఆయన చేపట్టిన, చేపడుతున్న ఆర్థిక సంస్కరణలు కేవలం సంపన్న వర్గాల ప్రయోజనాలకు మాత్రమే పరిమితమౌతున్నాయి. 1990 దశకంలో, పి.వి. ప్రధానిగా, మన్మోహన్ ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణలు అమలు చేసినప్పుడే ఈ సమస్య తలెత్తింది. మానవీయ కోణం లేని సంస్కరణల వల్ల నష్టమే తప్ప లాభం వుండదని అర్జున్‌సింగ్ వంటివారు ఆనాడే అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే ప్రధాని అయిన తర్వాత కూడా మన్మోహన్‌సింగ్‌లో ఆ మార్పు రాలేదు. ఆయన ఆర్థిక విధానాలు అదే మూసలో నడుస్తున్నాయి. బహుళజాతి సంస్థల ఒత్తిడికి తలొగ్గి వినిమయ వస్తువులకు ఫ్యూచర్ ట్రేడింగ్ ప్రక్రియను అనుమతించారాయన. అదొకరకం స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రక్రియ. ఆ రంగంలో అనుభవం, ఆసక్తి వున్న బడా వ్యాపారస్తులు బియ్యం, గోధుమలు, పప్పు దినుసులు, తృణ ధాన్యాలు వంటి ఆహార పదార్థాలతో పాటు, బంగారు వంటి వస్తువుల మీద జూదం ఆడుతారు. ఒక నెల తర్వాత బియ్యం ధర ఇంత వుంటుంది అనే అంచనాతో, లక్షల టన్నుల బియ్యం కొనుగోలుకు కామ్మోడిటీస్ ట్రేడింగ్ ఎక్స్ఛేంజ్‌లో ఆఫర్ పెడతారు. ఆ ధరకంటే తక్కువకు కొని, వీరికి అమ్మగలమన్న ఆశ వున్న మరెవరో దానికి సరే అంటారు. వీరిద్దరి మధ్య ఒప్పందం కుదిరిపోతుంది. కొనేవాడి వద్ద కానీ, అమ్మేవాడి వద్ద కానీ బియ్యం నిల్వ వుండదు. అయినా వ్యాపారం చేస్తారు. ఆ రోజు నుంచి కొనేవాడు, ఎక్కువ ధర వుండేటట్లు చూడాలని ప్రయత్నిస్తాడు. అమ్మేవాడు తక్కువ ధర వుండేటట్లు చూడాలని ఆరాట పడతాడు. వీరిద్దరి మధ్య ధరలు నాట్యమాడుతాయి. తమ జూదానికి అనుగుణంగా అక్రమ నిల్వలు ప్రోత్సహించడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి తప్పుడు పనులన్నీ చేస్తారు. దానితో మార్కెట్‌లో నిజంగా వ్యాపారం చేసేవాడికి, పండించే రైతుకు, వాడుకునే వినియోగదారుడికీ సంబంధం లేకుండా ధరలు క్రిందుమీదు అవుతుంటాయి. డిమాండ్, సరఫరా సూత్రం మీద నడవవలసిన మార్కెట్ జూదగాళ్ల చేతిలో ఆటబొమ్మగా మారిపోతుంది. దీని ఫలితంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడం. దీనిపై స్వంత పార్టీలోనే తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో, కొన్ని వసతులను ఫ్యూచర్ ట్రేడింగ్ నుంచి మినహాయించింది కేంద్ర ప్రభుత్వం. అట్లా తప్పించిన వస్తువుల ధరలు ఒకటి రెండు రోజులలోనే, ఎవరి ప్రయత్నమూ, ప్రయాస లేకుండా దారికి వచ్చేశాయి. దాన్నిబట్టే, ఫ్యూచర్ ట్రేడింగ్ సామాన్య ప్రజలను ఎంతగా దెబ్బతీస్తున్నదీ అర్థం చేసుకోవచ్చు.

మరొక ప్రక్క అక్రమ నిల్వల వ్యాపారం వుధృతమైపోయింది. రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల సరఫరాపై సరైన శ్రద్ధ పెట్టక పోవడం వల్ల వ్యాపారులు స్వేచ్ఛగా బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడుతున్నారు. వివిధ స్థాయిలలో సరకులు నిల్వచేసి, కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. దానివల్ల కూడా ధరలు పెరుగుతున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం అక్కడక్కడా కొన్ని గోడౌన్ల మీద దాడులు చేస్తేనే, లక్షల టన్నులలో అక్రమ నిల్వలు బయట పడ్డాయి. దేశ వ్యాప్తంగా ఇటువంటి గోడౌన్లలో ఎన్ని వున్నాయో ఎవరికీ తెలియదు.

కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం అనుసరిస్తున్న బడ్జెట్ పోకడలు సైతం ధరల పెరుగుదలకు కారణం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి ఇష్ట పడడం లేదాయన. సిమెంటు వంటి వస్తువుల ధరలు చుక్కలు అంటుతూ వున్నా చూస్తూ వుండి పోతున్నాడు.

ప్రభుత్వాలే ఇట్లా ధరల పెరుగుదలను అనుమతించడం ప్రజలకు అన్యాయం చేయడం క్రింద లెక్క ఎంతమాత్రం సమర్థనీయం కాని పద్ధతి ఇది. దేశంలో నూటికి యాభై శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన బ్రతుకుతున్నారని; అత్తెసరు నెల జీతాలతో, చాలీచాలని దిన కూలీలతో బ్రతుకులీడుస్తున్నారని మననేతలు మర్చిపోతున్నారు. ఢిల్లీ, హైదరాబాదులో తమ కళ్ల ముందు కన్పడే కార్పొరేట్ భవంతులు, షాపింగ్‌మాళ్లు, ఖరీదైన కార్లు మాత్రమే భారతదేశం అన్న తప్పుడు ఆలోచనలు వున్నట్లున్నాయి వీరికి. రాజధానులకు దూరంగా లక్షలాది పల్లెలు, పట్టణాలలో కోట్లాది జనం పడే బాధలను వీరు పట్టించుకోవడం లేదు. ధరల పెరుగుదల వల్ల సామాన్యుడి జీవితం ఎంత దుర్భరం అవుతుందో అర్థం చేసుకోవడం లేదు. మూడు రాష్ట్రాల ఎన్నికల వల్ల ఆ బాధలు తనకు అర్థమయ్యాయని చెప్పింది సోనియాగాంధీ. ఆమె అయినా మన్మోహన్ సింగ్‌కు నచ్చచెప్పి సామాన్యులపై భారం వేసే ఆర్థిక సంస్కరణలను సంస్కరిస్తే, ప్రజలు సంతోషిస్తారు.

## 50 ఏళ్ల క్రితం ఈ వారం

### దేశమంతటా కాంగ్రెస్‌కు ఓట్ల పంట

దేశంలో పోలింగు నాల్గవ ఘట్టం ముగిసింది. ఇక 11తేదీన అయిదవ ఘట్టం పోలింగ్ జరగవలసి వుంది. దేశంలో సర్వే సర్వత్రా కాంగ్రెసు జయభేరి మ్రోగుచున్నది. 7తేదీ వరకు ప్రకటించిన ఫలితాలను బట్టి వివిధ రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలలో పెక్కుచోట్ల కాంగ్రెసుకే పట్టాభిషేకం జరిగింది. మైసూరు, మధ్యప్రదేశ్, పంజాబు, అస్సాం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రా

**8-3-1957**

పేజీలు: 12 వెల: 0-2-0

లలో కాంగ్రెస్ పార్టీకి ఓట్ల పంట పండుచున్నది. ఒరిస్సా, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మాత్రం కాంగ్రెసు, ప్రతిపక్షాల మధ్య పోటీ తీవ్రంగా వున్నట్లున్నది. కాని ఇంతవరకు తెలిసిన ఫలితాలను బట్టి, కేరళ సహా అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెసు పక్షమే ముందంజ వేస్తున్నది. ప్రధాని నెహ్రూ అండన దేశమంతా వుందని ఓటర్లు ఋజువు జేస్తున్నారు. నెహ్రూ విజయ శంఖారావం దిక్కులు పిక్కటిల్ల జేస్తున్నది. కాంగ్రెసు ప్రతిష్టను, భారతజాతి ఆత్మగౌరవమును ప్రపంచానికి వేనోళ్ల చాటుతున్నది.

### తెలంగాణాలో కమ్యూనిస్టులు ఎక్కడ?

తెలంగాణాలో కమ్యూనిస్టులు నామరూపాలు లేకుండా పోయారు. షాహబాద్‌లో రెవిన్యూ మంత్రి రంగారెడ్డి, రిజర్వుడు అభ్యర్థి; కల్వకుర్తిలో ఇరువురు కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం పొందారు. ఇప్పటి వరకు ప్రకటించిన 16 తెలంగాణా స్థానాలలో 13 కాంగ్రెస్‌కు వచ్చినవి. తెలంగాణాలోని 105 స్థానాలలో 80, 90 స్థానాలు కాంగ్రెసుకు రాగలవని అంచనా వేస్తున్నారు.

## ట్రాఫిక్ సమస్య సర్దుబాటు

నెల్లూరు ట్రాఫిక్‌లో ఎస్పీ గారు చేసిన మార్పులపై 'జమీన్‌రైతు'లో వచ్చిన వార్త చదివాను. ఎస్పీ గారు చేసిన మార్పుల వల్ల ట్రాఫిక్ సమస్య చాలా వరకు సర్దుబాటయ్యింది. ప్రమాదాలు తగ్గాయి. కాలి నడకన పోయే వారి కోసం రోడ్డు మధ్యలో స్థలం వదిలితే ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను నిర్లక్ష్యం చేసి తమ బండ్లను తిప్పుకొంటున్నారు. దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. నడిచేవాళ్లు డివైడర్లు దాటగలరనే ప్రత్యేకంగా జాగాలు వదలలేదు. ట్రాఫిక్‌లో ఎస్పీ చేసిన మార్పులను కొట్టి పారెయ్యడం సహేతుకంకాదు.

నెల్లూరు పాకాల వెంకటకృష్ణయ్య

## చిన్నమొత్తాల సంస్థ చీటింగ్

చిన్న మొత్తాల పొదుపు సంస్థ 2006 సంవత్సరంలో స్పెషల్ డ్రైవ్ క్రింద అక్టోబరు 30తేది నుంచి డిసెంబరు 12తేది వరకు ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించారు. మూడు వేల రూపాయలు పొదుపు చేసిన వారికి ఒక కూపన్ లెక్కన ఏజంట్లు అందజేశారు. పొదుపు సంస్థ తీసే డ్రాలో జిల్లా స్థాయిలో 16 బహుమతులుంటాయనీ, గరిష్టంగా ఈ బహుమతి 25వేలు, కనిష్టంగా ఐదు వేలు వుంటుందన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్రాలో లక్ష రూపాయల నుంచి 20వేల రూపాయల వరకు బహుమతులుగా ఇస్తామని, సంక్రాంతికి ఈ బంపర్‌డ్రా వుంటుందని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్నివేల కోట్లు డిపాజిట్లుగా సేకరించిన అధికారులు బంపర్‌డ్రాలు తీసే విషయమే మర్చిపోయారు.

నెల్లూరు పి.రామచంద్రరావు

## రైతుల గూర్చి మాట్లాడడమా?

అసెంబ్లీ సమావేశాల్లో రైతుల గూర్చి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు వాపోయారు. ఈ వ్యవహారం వినేవారికి విచిత్రమనిపించింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో వ్యవసాయం దండగన్నారు. ఆయన తీసుకొన్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో చేపడుతున్న నీటి పారుదల ప్రాజెక్టుల ప్రగతి చూడలేక అనవసరంగా నిందలేయడం చంద్రబాబుకు తగనుగాక తగదు.

నెల్లూరు వి.వి.సుబ్రహ్మణ్యం

## జనవాణి

## గరీబ్‌రథ్ నెల్లూరులో ఆపాలి

దేశంలోనే నెల్లూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వుంది. తొమ్మిది మంది ఎమ్పీలు, వారిలో ఒకరు కేంద్రమంత్రిగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలంతా అధికార కాంగ్రెస్ పార్టీకే చెందినవారు. అటువంటిది రైల్వేమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చెన్నై నుంచి ఢిల్లీ వరకు కొత్తగా ప్రవేశ పెట్టిన రైలు గరీబ్‌రథ్‌కు నెల్లూరులో స్టాపింగ్ ఇవ్వలేదు. జిల్లా కేంద్రంలో స్టాపింగ్ ఇవ్వక గూడూరులో స్టాపింగ్ ఇవ్వడం శోచనీయం. ఈ వ్యవహారాన్ని పెద్ద నాయకులంతా ఆలోచించి రైల్వేమంత్రికి నచ్చజెప్పి గరీబ్‌రథ్‌ను నెల్లూరులో ఆగేట్లు చేయాలి.

చెన్నై రామ్మోహన్‌రెడ్డి

## జనరంజకంగా లేని బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం ప్రవేశ పెట్టిన బడ్జెట్ జనరంజకంగా లేదు. ఆదాయ పన్ను పరిమితి కేవలం పదివేలు మాత్రమే పెంచారు. సెంట్రల్ సేల్స్‌ట్యాక్స్ ఒక శాతం తగ్గించారు. రెండు శాతం తగ్గించి వుంటే బాగుండేది. సర్వీసు ట్యాక్స్ మార్పు చేయక పోవడం, కొన్ని సర్వీసులను వీటిలో చేర్చడం దారుణం. ప్లైవుడ్, స్టీలుపై ఎక్సైజ్ సుంకం తగ్గించడం వల్ల గృహ నిర్మాణాలు మొదలవుతాయి. పోలియో నిర్మూలనకు 1290 కోట్లు కేటాయించడం సంతోషకరం. గ్రామీణ రైతుల కోసం 225 కోట్లు కేటాయించడం మూలంగా ఆహార ధాన్యాల కొరత తీరనున్నది. విద్యాభివృద్ధికి 32,250కోట్లు కేటాయించడం వల్ల నిరక్షరాస్యత తగ్గుతుంది. ఎయిడ్స్ నివారణకు 969కోట్లు కేటాయించడం ఉపశమనమని చెప్పొచ్చు.

నెల్లూరు కె.వి.చలమయ్య

# నెల్లూరు ముచ్చట్లు

## నెల్లూరులో దత్తన్న

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండారు దత్తాత్రేయ 7తేది నెల్లూరు వచ్చారు. నియోజక వర్గాల పునర్విభజన కాంగ్రెస్ ఎమ్పీలు, ఎమ్మెల్యేల ఇష్టానుసారం జరిగిందని విలేకరుల సమావేశంలో రుసరుసలాడారు.

## పునర్విభజన కమిషన్ ఛేర్మన్ ఆగ్రహం

తిరుపతిలో 6తేది జరిగిన పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి పునర్విభజన కమిషన్ నిర్వహించిన అభిప్రాయ వేదిక ప్రాంగణంలో నెల్లూరు నేతలు వ్యవహరించిన తీరును కమిషన్ ఛేర్మన్ కులదీప్‌సింగ్ తప్పు పట్టారు. నెల్లూరు పార్లమెంటు నియోజక వర్గాన్ని జనరల్ చేయడం, అల్లూరు, రాపూరు అసెంబ్లీ నియోజక వర్గాలను రద్దు చేయడంపై ఎమ్పీ పనబాక లక్ష్మి వర్గీయులు, ఎమ్మెల్యేలు విష్ణు, రామనారాయణ పెద్ద ఎత్తున నిరసన గళం విప్పారు. కొద్దిమందికే ప్రవేశార్హత వున్న మహతీ ఆడిటోరియంలోనికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు దూసుక రావడంతో ఛేర్మన్ అసహాన్ని వ్యక్తం చేశారు.

## అవినీతి చేప

ఎస్ఎఫ్‌సి నెల్లూరు బ్రాంచి డిప్యూటీ మేనేజర్ శివరావును ఆదాయానికి మించిన ఆస్తులున్నాయన్న ఆరోపణలపై ఎసిబి వల వేసి పట్టింది. ఈ దాడిలో కోటి రూపాయలకు పైగా అక్రమ ఆస్తులు వెలుగు చూశాయి. ఈ వారంలో శివరావు 22 లక్షలకు విక్రయించిన ఇంటి తాలూకు డబ్బులు ఎక్కడ పెట్టాడో చెప్పక పోవడంతో ఎసిబి డిఎస్పీ చౌదరి తనదైన ధోరణిలో విచారించి ఆ వివరాలు సేకరించిన వైనం చర్చనీయాంశమైంది.

## డిఎస్పీ ఆజ్ఞను ధిక్కరించిన ఎస్ఐ

కొత్తగా నగర డిఎస్పీ బాధ్యతలు చేపట్టిన పద్మనాగేశ్వరరావు తాను తిరిగే వ్యాన్‌కు రిపేర్లు, ఎసి బిగించేందుకు అయిన ఖర్చులకు సంబంధించిన ఇండెంట్‌ను వన్, టూటౌన్ ఎస్ఐలకు పంపారట. వన్‌టౌన్ ఎస్ఐ చెంచుబాబు ఏదోవిధంగా ఈ కప్పం చెల్లించినా, టూటౌన్ ఎస్ఐ రామారావు మాత్రం డిఎస్పీ ఆజ్ఞను ధిక్కరించాడట. దీంతో డిఎస్పీకి మండింది. ఎస్ఐ పంపిన బ్రాందీషాపుల నెలమామూళ్ళు తీసుకోక తిప్పి పంపారు. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారి ఎస్పీ చెవికి కూడా సోకింది. బదలీకి సిద్ధంగా వున్న రామారావు దేనికీ భయపడడం లేదు. తనలో ఆవేశాన్ని కవితల రూపంలో వ్రాసి చదువుకొంటూ కాలం వెళ్లదీస్తున్నాడు.

## పోలీస్ ట్రైనింగ్ స్కూల్

నెల్లూరు శివారు ప్రాంతమైన చెముడుగుంట వద్ద 18 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన పోలీస్ ట్రైనింగ్ స్కూల్‌ను ఈ మాసాంతంలో ప్రారంభిస్తారు.

## పోస్టల్ వివరణ

బుచ్చి పోస్టాఫీసులో జరిగిన అక్రమంపై ఫిబ్రవరి 21తేది 'జమీన్‌రైతు'లో వచ్చిన 'ఇది హాంఫట్ పోస్టాఫీసు' వార్తకు పోస్టల్ సీనియర్ సూపరింటిండెంట్ మాలకొండయ్య వివరణ పంపారు. బుచ్చి తపాలాఫీసులో సిబ్బంది అవగాహనా లోపం, కంప్యూటర్లో సాంకేతిక లోపాల మూలంగా అంతర్జాతీయ ద్రవ్య బదలీ ద్వారా జరిగిన నగదు చెల్లింపులో చిన్న పొరపాటు జరిగింది; దీన్ని సరిచేశామన్నారు.

## రామకృష్ణారెడ్డి హత్య కేసు

హత్యకు గురైన నెల్లూరు బిజెపి మాజీ పట్టణాధ్యక్షుడు సిహెచ్ రామకృష్ణారెడ్డి కేసు విచారణ జిల్లా కోర్టులో జరుగుతుంది. రామకృష్ణారెడ్డి సతీమణి ధనలక్ష్మి, కారు డ్రైవర్, ఇతర ముఖ్య సాక్షులు సాక్ష్యం చెప్పారు. సంచలనం సృష్టించిన కేసు కావడంతో విచారణ చర్చనీయాంశమయ్యింది.


సూటింగ్స్, షర్టింగ్స్ & జెంట్స్ రెడీమేడ్స్‌పై

15% స్పెషల్ డిస్కౌంట్

ఈ పేపరు కటింగ్ తెచ్చినవారికి మాత్రమే డిస్కౌంట్ ఇవ్వబడును.

ఈ అవకాశం 31-3-2007 వ తేది వరకు మాత్రమే.

విమల్ జంక్షన్

కాపువీధి, నెల్లూరు. ☎ 2309199



## నెల్లూరు జిల్లా దంత వైద్యంలో సంచలనం సృష్టిస్తున్న డా॥హరిశ్చంద్రారెడ్డి కుటుంబం

పాత తరం నెల్లూరు దంత వైద్యులలో అత్యంత ప్రముఖుడైన డా॥హరిశ్చంద్రారెడ్డి సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. చిత్తూరు జిల్లావాసి. 1971లోనే ఉస్మానియా యూనివర్సిటీలో బిడిఎస్ పూర్తి చేసి 1972లో నెల్లూరు శంకరాగ్రహారంలోని డా॥ రామచంద్రారెడ్డి హాస్పిటల్ ప్రక్కన తమ హాస్పిటల్‌ను స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లా ప్రజలకు విశేష వైద్యసేవలందిస్తున్నారాయన.



ప్రజల సౌకర్యార్థం అత్యంత ఆధునిక వైద్య పరికరాలతో నెల్లూరు, చిత్తూరు, ఒంగోలు, కడప జిల్లాలలోనే మొట్ట మొదటి సారిగా అన్ని విభాగాలకు సంబంధించి నాలుగు డెంటల్ చైర్స్ అమర్చారు. తనతో పాటు దంత వైద్యంలో అత్యంత నిపుణత కల్గిన ముగ్గురు యువ డాక్టర్లతో తన క్లినిక్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ యువ డాక్టర్లలో ఇద్దరు డా॥హరిశ్చంద్రారెడ్డి కుమారులు, ఒకరు కోడలు కావడం విశేషం.

### డా॥శ్రీనాథ్‌రెడ్డి ఎండిఎస్

**ఎత్తుపళ్లు, వంకరపళ్లు, పళ్ల మధ్య సందులు సరిచేయు నిపుణులు**

డా॥హరిశ్చంద్రారెడ్డి పెద్ద కుమారుడు డా॥శ్రీనాథ్‌రెడ్డి ఆసియా లోనే ప్రముఖ ఆర్థోడాంటిస్ట్ డా॥సదాశివశెట్టి, ఎండిఎస్, ప్రిన్సిపాల్ బిడిసి దావణగిరి వద్ద 3సం॥రాలు ప్రత్యేక శిక్షణ పొందారు. 1997లో ఎత్తు పళ్లు సరిచేయుటకు ఒక కొత్త పరికరము సొంతంగా రూపకల్పన చేసి దానికి బాపూజి డెంటల్ అప్లయెన్స్ అని నామకరణం చేసి అనేక ప్రశంసలు పొందారు. 1998 అక్టోబరులో మణిపాల్‌లో జరిగిన ఆల్ ఇండియా ఆర్థోడాంటిక్ కాన్ఫరెన్స్‌లో ప్రచురించిన శ్రీ సర్జికల్ ఆర్థోడాంటిక్స్‌కు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి పొందారు. పంటి వరసలు సరిచేయుట ద్వారా ముఖ అందాన్ని పెంచే కాస్మెటిక్ డెంటిస్ట్రీ శ్రీనాథ్‌రెడ్డి ప్రత్యేకత.



### డా॥సుమలతారెడ్డి, ఎండి

**స్కిన్, చర్మవ్యాధి నిపుణులు**

డా॥ సుమలతారెడ్డి, డా॥హరిశ్చంద్రారెడ్డి గారి కోడలు, డా॥శ్రీనాథ్‌రెడ్డి గారి భార్య. నెల్లూరులో చర్మ వ్యాధుల రంగంలో మొదటి మహిళా పోస్టుగ్రాడ్యుయేట్ (ఎండి) డాక్టరు ఆమె! ఎంబిబిఎస్‌లో మైసూరు విశ్వ విద్యాలయం గోల్డ్‌మెడల్ లభించింది. తిరుపతిలో ఎండి చేశారు. బెంగుళూరు సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజి; నేషనల్ స్కిన్ అండ్ హెయిర్ కేర్ సెంటర్‌లో పనిచేసి, విశేష అనుభవం సంపాదించారు. లేజర్లు, కాస్మెటిక్ డెర్మటాలజీలలో శిక్షణ పొందారామె. తమ అందాన్ని ఇనుమడింప చేసుకోవాలనుకొని తపనపడే యువత కోసం ఆమె చాలా వైద్య ప్రక్రియలు అందుబాటులోకి తెస్తున్నారు. నెల్లూరు రాఘవ సినీ కాంప్లెక్స్ రోడ్డులో సుమ స్కిన్ & కాస్మెటాలజి క్లినిక్ అని అర్థవంతమైన పేరు పెట్టుకున్నారు.



### డా॥శ్రీధర్‌రెడ్డి, ఎండిఎస్,

**రూట్‌కెనాల్ స్పెషలిస్ట్, ఫిక్స్‌డ్ సిరామిక్ పళ్ల స్పెషలిస్ట్**

డా॥హరిశ్చంద్రారెడ్డి రెండవ కుమారుడు డా॥శ్రీధర్‌రెడ్డి. ఆ చెట్టు చివురు కొమ్మైన చేవ అంటారే అదిగో ఆ కోవకు చెందినవాడు డా॥శ్రీధర్‌రెడ్డి. పంటి చికిత్సలో అతిముఖ్యమైన రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, ఫిక్స్‌డ్ సిరామిక్ పళ్లు కట్టడంలో సిద్ధహస్తుడు. చిన్ననాటి నుంచే వైద్య రంగంపై ఆసక్తి పెంచుకొని ప్రస్తుతం దంతవైద్యంలో ప్రత్యేకతను సాధించారు. విద్యార్థి దశ నుంచే ఆధునిక దంత చికిత్సలు నిర్వహించి గురువుల ప్రశంసలు పొందారు. శ్రీధర్‌రెడ్డి మద్రాసులో గ్రాడ్యుయేషన్ తర్వాత రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్‌లో 3సం॥ల ప్రత్యేక శిక్షణ తీసుకొని ఎండిఎస్ డిగ్రీ పొందారు. తమిళ నాడులో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఒక పరిశోధన పత్రాన్ని శ్రీధర్ రెడ్డి సమర్పించారు. అది ఆ సదస్సులోనే ఉత్తమమైనదిగా ఎంపిక కావడం విశేషం. డా॥శ్రీధర్‌రెడ్డి విద్యార్థి దశలోనే 1500 పైగా రూట్ కెనాల్ చికిత్సలు విజయవంతంగా చేసి సరికొత్త రికార్డు నెలకొల్పారు. రూట్‌కెనాల్ గురించి శ్రీధర్‌రెడ్డి కాలేజిలో వ్రాసిన కొన్ని వ్యాసాలు దేశవ్యాప్తంగా పలు జర్నల్స్‌లో ప్రచురితమైనాయి. ప్రజల ఆరోగ్య సంరక్షణే వైద్యరంగమని నమ్మిన డా॥శ్రీధర్‌రెడ్డి హెల్త్ & ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రారంభించి జిల్లాలోని పేద వారికి అతి తక్కువ ఖర్చుతోనే దంత వైద్యం చేస్తున్నారు శ్రీధర్‌రెడ్డి గారు.



### డా॥వై.ప్రసన్నకుమారి, బిడిఎస్

డా॥హరిశ్చంద్రా రెడ్డి గారి రెండవ కోడలు, డా॥శ్రీధర్‌రెడ్డి గారి భార్య డా॥వై.ప్రసన్నకుమారి. ఈమె ఇపుడు హరిశ్చంద్రారెడ్డి గారి హాస్పిటల్‌లో లేడీస్, జనరల్ విభాగానికి సంబంధించిన వైద్య నిపుణులుగా వున్నారు.



డా॥హరిశ్చంద్రారెడ్డి గారి కుటుంబం నెల్లూరు జిల్లా వైద్య రంగంలో అసమాన ప్రతిభను కనపరుస్తూ జిల్లా ప్రజల మన్ననలు అందుకొంటున్నారు.

**డా॥హరిశ్చంద్రారెడ్డి దంత వైద్యశాల**

బృందావనం, నెల్లూరు -1

ఫోన్స్: 0861- 2328060 (C), 2324723(R)



## జమీన్‌రైతు - ACN వారి సూపర్ తంబోలా విజేతకు అభినందనలు




జమీన్‌రైతు - ACN సంయుక్తంగా నిర్వహిస్తున్న సూపర్ తంబోలా గేమ్‌లో 25.02.2007న కలర్ TV గెలుచుకున్న

స్వర్గీయ వల్లూరు నాగభూషణం రిటైర్డు తహసిల్దారు గారి మనుమరాలు

చిరంజీవి వల్లూరు కాత్యాయనికి

అభినందనలు...






Ravi Diabetes Research Centre

రవి డయాబిటిస్ రీసెర్చ్ సెంటర్

కస్తూరిదేవినగర్, రైల్వేట్రాక్ రోడ్డు, పొగతోట, నెల్లూరు., ఫోన్: 0861 - 2306879

ప్రత్యేకతలు

కంప్లీట్ డయాబిటిక్ ఫుట్‌కేర్

- HbA1c
- థైరాయిడ్ ప్రొఫైల్
- సీరమ్ ఇన్సులిన్
- ఆపరేషన్ థియేటర్
- ఇన్‌పేషంట్ ఫెసిలిటి
- 24 గం॥ సర్వీస్

We care For Your Feet

మీ పాదాలకు పూర్తి సంరక్షణ ఇక్కడ నుంచే ప్రారంభం



డా॥ బి.వి.యస్.రవిశంకర్ M.B.B.S., D.Diab.,

షుగర్ వ్యాధి నిపుణులు

# సణుగుడు

★ ఆనం సోదరులకు ఆ భగవంతుడు కాసింత జ్ఞానం ప్రసాదించుగాక!

ఆనం సోదరులిరువురూ 'జమీన్‌రైతు' పత్రిక మీద నిప్పులు చిమ్మారు. 'జమీన్‌రైతు' వార్తలు ప్రస్తావించి ముఖ్యమంత్రి సమక్షంలో బోరు... బోరున ఏడ్చారు. కేంద్రమంత్రి పనబాక లక్ష్మి వారికి వంత పాడారు. వారంతగా కలత చెందడానికి కారణం 'జమీన్‌రైతు'లో వారిపై వస్తున్న వార్తలట. ఈ పత్రిక ఇట్లా వ్రాస్తే ఇక మేము ఊళ్లో తలెత్తుక తిరగేదెట్లా, రాజకీయాలు చేసేదెట్లా అని ముఖ్యమంత్రికి మొరపెట్టుకున్నారు.

ఆనం సోదరులు 'జమీన్‌రైతు' పత్రికను ఆడిపోసుకోవడం విచిత్రమైన విషయం. నిన్న మొన్నటి వరకు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, వారికి అధికార మదం తలకెక్కి కన్ను మిన్ను గానక ప్రవర్తించే దశ వరకు 'జమీన్‌రైతు' వారికి ఎంతో ఆత్మీయ పత్రిక. ఆనం వివేకానందరెడ్డి రోజుకొక పూట అయినా 'జమీన్‌రైతు' ఆఫీసుకు రాకుండా వుండలేక పోయేవారు. పత్రికలో తన గురించి వ్రాసిన ప్రతి వార్తను, ప్రచురించిన ప్రతి ఫోటోను చూసి మురిసి పోయేవారు. కానీ అదే పత్రికలో ఇప్పుడు తన గురించి విమర్శలు వస్తే భరించలేక పోతున్నారు. పత్రికలో విమర్శలు ఎందుకు వస్తాయన్నది తెలియని అవివేకుడేమీ కాదు. కానీ అద్దంలో తన ముఖం తాను చూసుకోవడానికి భయపడే జబ్బు పట్టి వుందాయనకిప్పుడు. ఆయన మీద ఏ విమర్శలు వచ్చాయి 'జమీన్‌రైతులో?' వేదాయపాళెం దగ్గర, బాలయోగి ఆశ్రమానికి చెందిన పది కోట్ల విలువ చేసే భూమి దురాక్రమించడానికి తన అనుచరుల ద్వారా ఆయన చేసిన ప్రయత్నాన్ని పారబట్టింది 'జమీన్‌రైతు'. తన మనసుకు నచ్చిన వారి మురిపెం తీర్చడానికి కార్పొరేషన్ నిధుల నుంచి 50 లక్షల రూపాయలు వుత్రవుడియంగా 'కట్టబెట్ట చూస్తే, అడ్డుపడింది 'జమీన్‌రైతు'. చిల్లర డబ్బులకు కక్కుర్తిపడి, రాయలసీమ రౌడీలను నెల్లూరుకు దించి, శ్రీనివాస అగ్రహారంలో ఒక మాజీ కౌన్సిలర్ ఇంటిని అర్ధరాత్రి పూట దౌర్జన్య పూరితంగా కూలగొడితే, ప్రతిఘటించింది 'జమీన్‌రైతు'. ఆ దుర్మార్గంలో ఎమ్మెల్యే ఆజ్ఞలు ధిక్కరించలేక తాము పోలీసులమన్న మాట మరచి నపుంసకుల వలె వ్యవహరించిన అధికారులందరూ ఈ రోజు వుద్యోగాలు కోల్పోయి వీధుల్లో తిరుగుతున్నారు. తన మాట వినలేదని మునిసిపల్ కార్పొరేటర్ సందాని బాష ఇంటిని బుల్‌డోజర్ పెట్టి కూలదోయించడమే కాక, కసితీరక లెట్రిన్ క్లోసెట్‌ను కూడా పెకలించి తీసిన వార్త వ్రాసింది 'జమీన్‌రైతు'. కార్పొరేషన్ ఆఫీసు దగ్గర తన మనసుకు నచ్చిన నెచ్చెలి కోరిక కోరిందని కార్పొరేషన్ స్థలంలో దౌర్జన్య పూరితంగా దేవాలయం కట్టించిన వార్త వ్రాసింది 'జమీన్‌రైతు'. అదే కార్పొరేషన్ ఆఫీసు దగ్గర 15 కోట్లు విలువ చేసే వక్ఫ్ బోర్డుకు సంబంధించిన 13 ఎకరాల స్థలాన్ని గుటకాయ స్వాహా చేయడానికి కుట్ర పన్నిన సంగతి బయట పెట్టింది 'జమీన్‌రైతు'. చింతారెడ్డిపాళెం గ్రామంలో పేద దళితుల భూమి ఆక్రమించిన కుంభకోణం వెలికితీసింది 'జమీన్‌రైతు'. విఆర్ కాలేజీని అక్రమంగా తమ అదుపులో పెట్టుకుని, ఎన్నికలు లేకుండా దశాబ్దాల తరబడి పెత్తనం చేయడమేకాక, దాని ఆస్తులన్నిటినీ తమ పరం చేసుకోవాలనే దుర్మార్గమైన ఆలోచనలు చేయడాన్ని నిరోధిస్తున్నది 'జమీన్‌రైతు'. నిధులన్నిటినీ ఆరగించి, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను మాత్రం నడిపిస్తూ, తతిమా కళాశాలను పాడు పెట్టడానికి వారు చేస్తున్న దారుణ మోసాన్ని బట్టబయలు చేసింది 'జమీన్‌రైతు'. ఇటువంటి వార్తలు వ్రాయకూడదన్నది ఆనం సోదరుల ఆశ. తాము జనం మీదపడి దోచుకుని తింటాము, అధికారమదంతో ప్రజలను పీడిస్తాము, అహంకారంతో పేట్రేగి పోతాము, కానీ పత్రికలు మాత్రం చూస్తూ ఊరుకుండి పోవలసిందే తప్ప, పేనా పెట్టి వ్రాయకూడదన్నది వారి అభిలాష. అది 'జమీన్‌రైతు'తో జరిగే పనేనా? అందుకే వారికి ఈ పత్రిక మీద ఇంత అక్కసు. ఈ పత్రిక పీకనొక్కి పారేయాలన్నంత కోపం. 'జమీన్‌రైతు' పత్రిక, కొసికుడి కంటిచూపుకు కాలి పోయేంత బలహీనురాలు కాదు కాబట్టి, ఏమీ చేయలేక ఇట్లా ముఖ్యమంత్రికి మొర పెట్టుకున్నారు.

**డోలేంద్ర**

అందులోనే వారి అజ్ఞానం వ్యక్తమౌతున్నది. ముఖ్యమంత్రి, 'జమీన్‌రైతు'ను కానీ, దాని సంపాదకుడినైన నన్ను కానీ చేయగలిగింది ఏమి వుంది? ఆయనేమైనా ఫలనా వార్త వ్రాయమని నన్ను అడగగలరా? వ్రాయవద్దని చెప్పగలరా? ఆయనకు అంతకంటే ముఖ్యమైన పనులు మరేమీ లేవా? రామోజీరావు మీద దండెత్తినట్లు నా మీద దాడి చేయడానికి 'జమీన్‌రైతు' ఏమైనా చిట్ ఫండ్లు నడుపుతున్నదా? లేక ఈ సోదరుల వలె ఊళ్లోళ్ల స్థలాలు ఆక్రమించి ఆస్తులు కూడబెడుతున్నదా?

రాజకీయంగా తమ మీద తప్పుడు వార్తలు వ్రాస్తున్నామని కొత్త పాట మొదలు పెట్టారు? ఏది తప్పుడు వార్త? ప్రస్తుత శాసనమండలి ఎన్నికలలో కాంగ్రెస్ అధికార అభ్యర్థి సి.వి.శేషారెడ్డిని ఓడించడానికి తిరుగుబాటు అభ్యర్థిని రంగంలో నిలిపింది వీరు కాదా? తతిమా ఎమ్మెల్యేలలో కొందరు ముఖ్యమంత్రి ఏమైనా అంటాడేమోనని సందేహిస్తే, విజయనగరంలో బొత్సా సత్తిబాబును ఏమీ చేయలేనివాడు, మనల్ని ఏమి చేస్తాడులెమ్మని ధైర్యం చెప్పింది వీరు కాదా? గుండెల మీద చేయి వేసుకుని చెప్పమనండి చూద్దాం? ఆ నిజం వార్తగా వ్రాయడం పెద్ద నేరమా?

అమ్మ పుట్టిల్లు మేనమామకెరుక అన్నట్లు, ఆనం సోదరుల రాజకీయం తీరు ఎట్లా వుంటుందో 'జమీన్‌రైతు'కు ఎవరూ వచ్చి చెప్పనవసరం లేదు. ఈ రోజు జనార్దనరెడ్డి మీద ఒంటి కాలి మీద వెళ్తున్నవారు, రెండేళ్ల క్రితం వరకు ఆయన సమక్షంలో ఎంత వినయం నటించిందీ నెల్లూరులోని ప్రతి ఒక్కరూ చూశారు. ఈ రోజు నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మను వెటకారం చేస్తున్న వీరు, రెండేళ్ల క్రితం వరకు ఆమెకు వంగి వంగి దండాలు పెట్టిందీ చూసిన వారున్నారు. అక్కర వున్న రోజు కాళ్లకు మొక్కుతూ బానిసత్వం చేయడం, అక్కర తీరిన తర్వాత కాళ్లతో తన్ను చూడడం అధమజాతి పురుషుల లక్షణం. ఆ గుణాలు అందరికీ వుంటాయనుకోవడం వారి సంస్కార హీనత్వానికి నిదర్శనం.

మొత్తానికి ఆనం సోదరులు 'జమీన్‌రైతు' స్థాయి పెంచారు. వారి భాషలోనే చెప్పాలంటే, ఎనభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం వున్న కుటుంబం ఒక్క పత్రిక వ్రాసే వార్తలు తట్టుకోలేక విలవిలలాడే పరిస్థితి కల్గిందని ఒప్పుకోవడం అంటే ఆ పత్రిక స్థాయి పెరిగినట్లే కదా? తమ మీద విమర్శలు వ్రాసే పత్రికల మీద కోపం పెంచుకుని ఆరోగ్యం చెడగొట్టుకునే కంటే, ఆ విమర్శలకు అవకాశం లేని రీతిలో నడుచుకునే జ్ఞానాన్ని వారికివ్వాలని భగవంతుడిని వేడుకొంటున్నాను.

**జమీన్‌రైతు**
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

**చందా**
సంవత్సరానికి రూ.200లు
విదేశాలకు రూ.1000లు
చెక్కులు స్వీకరించబడవు.

# బీమా "విజయ"ం - అవినీతి జయం జయం

చేనేత కార్మికులకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం చెల్లించే బీమా సొమ్మును నెల్లూరు నగరంలోని పొగతోటలో వుండే విజయా ఆస్పత్రి నిర్వాహకులు స్వాహా చేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఆస్పత్రి నిర్వాహకులు గత కొన్నేళ్లుగా దీన్ని అలవాటుగా చేసుకొన్నట్లు తెలిసింది. వైద్యం కోసం వచ్చిన చేనేత కార్మికుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని కార్పొరేట్ ఆస్పత్రి డాక్టర్లు నామమాత్రపు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్య పరీక్షలు పూర్తి చేసిన అనంతరం నిరక్షరాస్యుల నుంచి కాగితాలపై సంతకాలు చేయించుకొని బ్యాంకు నుంచి వేలాది రూపాయలు డ్రా చేసుకుంటున్నారు. ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకున్నవారు, మరోసారి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వెళ్లిన సమయంలో తమ ఖాతాలో నగదు లేదన్న విషయం తెలుసుకుని లబోదిబోమంటున్నారు.

చేనేత కార్మికులకు చేయూత ఇవ్వాలన్న వుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం హెల్త్ ఇన్స్యూరెన్స్ స్కీంను ప్రవేశపెట్టింది. లబ్ధిదారుడు రెండు వందల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం మరో 800 రూపాయలు ప్రీమియంగా ఇన్స్యూరెన్స్ స్కీంకు చెల్లిస్తుంది. ఈ స్కీంలో లబ్ధిదారుడు, భార్య ఇద్దరు పిల్లలకు వైద్యసేవలు వర్తించే విధంగా రూపొందించడం జరిగింది. కుటుంబ యజమానికి 7500 రూపాయలు, భార్య, ఇద్దరు పిల్లలకు కలిపి మరో 7500 రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం బీమా నగదును హైద్రాబాద్‌లోని ఐసిఐసిఐ ఇన్స్యూరెన్స్ బ్యాంకు ద్వారా సంబంధిత కార్పొరేట్ ఆస్పత్రులకు చెల్లించే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకొంది.



నెల్లూరు పొగతోటలోని విజయా హాస్పిటల్

వెంకటగిరికి చెందిన నలుగురు చేనేత కుటుంబాల వారు నెల్లూరు నగరంలోని విజయా హాస్పిటల్ డాక్టర్లు చేసిన అక్రమాల కారణంగా బీమా నగదును పూర్తిగా పోగొట్టుకున్నారు. మరోసారి వైద్య సదుపాయం పొందే వసతి కోల్పోయారు. వెంకటగిరికి చెందిన మాడా మునిరాజ గత సంవత్సరం అక్టోబరు నెలలో చికున్‌గున్యా జ్వరం సోకడంతో నగరంలోని విజయా హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చాడు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టరు 20 రోజులకు మందులు రాసిచ్చి, మునిరాజ చేత ఇన్స్యూరెన్స్ కాగితాలపై సంతకాలు చేయించుకున్నారు. మరో నెల రోజుల తర్వాత కీళ్లనొప్పులు వచ్చి మందులు కొనుగోలు నిమిత్తం బిల్లులు క్లెయిమ్ చేయగా ఆయన ఖాతాలో నగదు లేదని ఐసిఐసిఐ బ్యాంకు అధికారులు తిరిగి పంపారు. దీంతో ఖంగుతిన్న మునిరాజ హైద్రాబాద్‌కు ఫోన్ చేసి వివరాలు సేకరించగా ఒక్కరోజు కేవలం మాత్రలు రాసిచ్చినా, ఏదేదో చికిత్స చేసినట్లు విజయా హాస్పిటల్ డాక్టర్లు 15వేల రూపాయలు క్లెయిమ్ చేసినట్లు బ్యాంకు అధికారులు వివరించారు. కుటుంబం మొత్తానికి 15వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం వాస్తవ వైద్యానికి క్లెయిమ్ చేయాల్సి వుండగా తూతూ మంత్రపు వైద్య సలహాతోనే 15వేల రూపాయలు క్లెయిమ్ చేయడం ఈ ఆస్పత్రిలో జరుగుతున్న అవినీతికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. వెంకటగిరికి చెందిన చేనేత కుటుంబీకులకు విజయా హాస్పిటల్ డాక్టర్లు నామమాత్రపు వైద్యం చేసి వీరికి సంబంధించిన బీమా నగదు మొత్తం క్లెయిమ్ చేశారని మునిరాజ ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు.

విజయా హాస్పిటల్ డాక్టర్ల నిర్వాకంపై ఇన్స్యూరెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి విచారణ గాని, చర్యలు గాని చేపట్టలేదు. క్లెయిమ్ కంపెనీ నిర్వాహకులు కూడా ఆస్పత్రి నిర్వాహకులతో కుమ్మక్కవడంతో విజయా ఆస్పత్రి మెడిక్లెయిమ్ పాలసీల్లో పెద్ద మొత్తాలు స్వాహా చేస్తున్నట్లు లెక్కలేనన్ని ఆరోపణలున్నాయి. ఈ ఆస్పత్రి నిర్వాహకుడు రకరకాలుగా వివిధ స్థాయిల్లోని అధికారులను సంతృప్తి పరుస్తుండడంతో చర్యలు తీసుకొనేవారే లేకుండా పోయారు. చేనేత కార్మికుల బీమా సొమ్మును కొల్లగొట్టిన విజయా హాస్పిటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకొని చేనేత కార్మికులకు న్యాయం చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్‌పై వుంది.

# అయ్యోర్ల భజన బృందం

దేవునిపై భక్తితో భజన కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులను చూస్తుంటాం. కానీ, నెల్లూరు రూరల్ మండలంలోని అయ్యోర్లు మాత్రం తాము ఐదిఎగ్గొట్టి చేసిన తప్పులు చూసీ చూడనట్లుగా వుండేందుకు మండల విద్యాశాఖ అధికారులకు భజనలు చేస్తున్నారు. కందలేరు ఆర్‌హెచ్‌సి, శిద్ధవరప్పాడు, మన్నవరప్పాడు, శ్రామికనగర్, కలుజులమిట్ట, ఓగూరుపాడు, ఇసనాకవారిపాళెం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. ఇక్కడ పనిచేసే ఇరవై మందికి పైగా ఉపాధ్యాయులు అనుమతిలేని ఓడిలతో విధులు ఎగ్గొట్టి సొంత పనులు చక్క బెట్టుకొంటున్నారు. అదే విధంగా ఎమ్మార్పీ వ్యవస్థ రద్దయినా మండలంలో మాత్రం ఇంకా కొందరు టీచర్లు ఎమ్మార్పీలుగా అనధికారికంగా కొనసాగుతున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఖాతాకు చెందిన ఐదు లక్షలు, సిఎం రిలీఫ్ ఫండ్‌కు జమచేయబడ్డాయి. ఇంత వరకు అవి తిరిగి సరైన ఖాతాకు చేర లేదు. తోటపల్లిగూడూరు మండల విద్యాశాఖాధికారిపై వచ్చిన ఆరోపణలపై డిప్యూటీ డిఈవో సుధాకర్ విచారణ జరపడానికి వస్తే త్వరలో రిటైర్ కానున్నానని ఎంఇవో వెంకటేశ్వర్లు డిప్యూటీ డిఈవో కాళ్లు, గడ్డాలు పట్టుకొని రికార్డులు సరి చేసుకున్నారు.

## ఉదయగిరిలో మొదలైన అభివృద్ధి

ఉదయగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి కాంట్రాక్టర్‌గా తనకున్న పాత పరిచయాలు బాగా ఉపయోగపడుతున్నాయి. నియోజక వర్గంలోని అన్ని గ్రామీణ రోడ్లకు ఇప్పటికే మహర్దశ పట్టించిన మేకపాటి కస్తూరిబా బాలికల పాఠశాల, ఎస్టీ విద్యార్థులకు గురుకుల పాఠశాలలు, ఉదయగిరి ఆనకట్ట సెంట్రల్ లైటింగ్ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టడంతో స్థానికులు ఆనందపడుతున్నారు. ముప్పయి ఏళ్లుగా ముందుకు కదలని గండిపాళెం ఆయకట్టు విస్తరణ పనులు జపాన్ ప్రభుత్వం ఇస్తున్న 30 కోట్ల రుణంతో పనులు పూర్తి కానున్నాయని అధికార వర్గాల సమాచారం.



నెల్లూరు ఏసీ స్టేడియంలో జరిగిన రెవెన్యూ క్రీడలు ముగింపోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవిచంద్ర. వేదికపై జిల్లా అధికారులు పెంచలరెడ్డి, చెన్నకేశవరావు, ప్రద్యుమ్న, నాగేశ్వరరావు, లక్ష్మీరెడ్డి, రామయ్య



నెల్లూరు మూలాపేటలోని వేణుగోపాలస్వామి తెప్పోత్సవం

# ఆధిపత్య పోరులో ఉదయగిరి

ఉదయగిరి నియోజక వర్గంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, తెలుగుదేశంలలో వర్గ వైషమ్యాలు చీకాకులు పుట్టిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల మధ్య వర్గ విభేదాలు నెలకొని వుంటే, తెలుగుదేశంలో ఆధిపత్య పోరు సాగుతుంది. ఉదయగిరి, మర్రిపాడు, దుత్తలూరు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య విభేదాలు సామాన్య కార్యకర్తల్ని అయోమయానికి గురి చేస్తున్నాయి. సీతారాంపురం మండలంలో పెత్తనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, అల్లూరు రాజులు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోవడంతో గెల్చిన తెలుగుదేశం వర్గాల నుంచేగాక స్వపక్షమైన కాంగ్రెస్ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. వింజమూరులో గణపం బాలకృష్ణారెడ్డి ఏకైక కాంగ్రెస్ నాయకుడిగా వున్నా అసంతృప్తివాదుల్ని కలుపుకొని పోకుంటే ఆ పార్టీకి పూర్వవైభవం రావడం కష్టం. వరికుంటపాడు మండలంలో కాంగ్రెస్ పటిష్టంగా వున్నా అదే ఊపు కొనసాగిస్తారా? లేదా? అన్నది ప్రశ్న. తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే కంభం విజయరామిరెడ్డికి ప్రత్యామ్నాయంగా మాదాల జానకిరామ్ వర్గం పార్టీలో బలోపేతం అయ్యేందుకు సన్నద్ధం అవుతుంది.



# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము

తూర్పుకనుపూరు గ్రామం, చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా

## జాతర మహోత్సవ ఆహ్వానము

తే13.03.2007ది నుండి తే16.03.2007ది వరకు

### జాతర కార్యక్రమములు

| | |
|---|---|
| తేది 13.03.07 మంగళవారం | జాతర ప్రారంభం పోలేరమ్మ గారి నిలుపు |
| తేది 14.03.07 బుధవారం | వీగలు: యార-శ్రీ గురునాధస్వామి, అంకమ్మ దేవతల గ్రామోత్సవము, గాల్లల వేడుకలు |
| తేది 15.03.07 గురువారం | వీగలు: శ్రీ గురునాధస్వామి గ్రామోత్సవము |

కళ్ళు మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణ

ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమములు కలవు.

శ్రీ అమ్మవారికి మొక్కుబడులుగా వచ్చిన చీరలు 14.03.07 మరియు 15.03.07 తేదీలలో ఉ॥10గం॥లకు బహిరంగ వేలములో విక్రయించబడును. అమ్మవారికి కానుకగా వచ్చిన దున్నపోతులను తేది16.03.07 ఉ॥10గం॥లకు బహిరంగ వేలములో విక్రయించబడును.

ప్రతిరోజూ జరిగే పై ఉత్సవములలో భక్తులందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షములు పొందగలరని కోరుచున్నాము.

ఉత్సవ కమిటీ సభ్యులు

భవదీయులు

కోవూరు జనార్ధనరెడ్డి
మేనేజర్, దేవాదాయ ధర్మాదాయశాఖ, గూడూరు

24 గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

# రవి చిన్నపిల్లల ఆసుపత్రి
# RICH HOSPITALS

పొగతోట, నెల్లూరు. ఫోన్: 2328562, 2326228 (ఎమర్జెన్సీ) A.O: 9394313233







**పురిటి పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)**

**ప్రీమెచ్యూర్ కేర్ యూనిట్**
నెల తక్కువ, బరువు తక్కువతో పుట్టిన బిడ్డలకు అత్యాధునిక వైద్య చికిత్స చేయగలిగే అధునాతన విభాగము.

**నియోనాటల్ జాండీస్ కేర్ యూనిట్ (NJCU)**
కామెర్ల వ్యాధికి గురైన పురిటి శిశువులకై ప్రత్యేక చికిత్స విభాగము, ఫోటో థెరపి నుంచి, రక్త మార్పిడి (Blood Exchange Transfusion) వరకు విజయవంతంగా అందించే అత్యాధునిక వైద్య విభాగము.

**సిక్ నర్సరీ యూనిట్**
పుట్టుకతోనే వ్యాధులకు గురైన పిల్లలకు మరియు జన్యుపరమైన కారణాల వలన జబ్బుకు గురైన పిల్లలకు ప్రత్యేక చికిత్స విభాగము.

**పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (PICU)**
ప్రమాదకర మరియు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక నెల నుండి 18 సం॥లోపు పిల్లల ప్రత్యేక చికిత్స విభాగము. ఇందులో Peritoneal dialysis విభాగము కిడ్నీ సంబంధిత జబ్బులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినది.

**పీడియాట్రిక్ సర్జికల్ కేర్ యూనిట్**
క్లిష్టమైన ఆపరేషన్లు చేయటానికి వసతులు కలిగిన ఆపరేషన్ థియేటర్ మరియు Post Operative Critical Care Ward

**పురిటి శిశువుల మాస్టర్ హెల్త్ చెకప్ విభాగము (New Born Cell)**

**టెలి మెడిసిన్ విభాగము (Tele Medicine Centre)**

**మెడికల్ రీయింబర్స్‌మెంట్:**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మరియు పెన్షనర్ల పిల్లలకు

**క్రెడిట్ సౌకర్యము :**
- APTRANSCO & APGENCO ఉద్యోగుల పిల్లలకు
- B.S.N.L (Teleph.dept) ఉద్యోగుల పిల్లలకు

**Cashless Hospitalisation :**
- TTK, MD INDIA, FHP, MEDI ASST, GHP మరియు Bajaj Alianz మొదలగు Health card Holder ల పిల్లలకు

డా॥ టి. రవికుమార్ M.D.(Paed), D.Ch
Director & Chief Consultant

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వముచే నెల్లూరు జిల్లాలోనే ప్రప్రథమంగా గుర్తింపు పొందిన ఏకైక చిన్న పిల్లల వైద్య సంస్థ

# వారఫలాలు



**మేషం**
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. ప్రయాణాలుంటాయి. ఆవేశాలకు లోనుకావద్దు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. కుటుంబ సభ్యుల మధ్య సహకారం బాగుంటుంది. వారాంతంలో తల్లికి అనారోగ్యం. వ్యాపారులకు, వృత్తిలోని వారికి బాగుంటుంది. గృహిణులకు, ఉద్యోగులకు మంచి సమయం. విద్యార్థులు కొంత కాలక్షేపంలో పాల్గొన్నా చదువు సాగుతుంది.



**వృషభం**
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశిర 1,2 పా.)

ఆరోగ్య లోపం పెద్దగా లేకపోయినా హాస్పిటల్ చూడవలసి వస్తుంది. ప్రమాదావకాశాలున్నాయి. ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. కుటుంబంలో చిన్న చిన్న కలతలుంటాయి. సోదరమూలక ఇబ్బందులుంటాయి. తల్లివైపు బంధువుల నుంచి సహాయం అందుతుంది. ఇరుగుపొరుగు వారితో సత్సంబంధాలు దెబ్బతింటాయి. వ్యాపారులు, వినియోగదారులతో వాదాలకు దిగొద్దు. విద్యార్థులకు బాగుంటుంది.



**మిథునం**
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.)

జ్వరం, పొత్తికడుపుకు సంబంధించిన అనారోగ్య పరిస్థితి వుంటుంది. మిత్రులు, సోదరుల మూలంగా ఖర్చు వుంటుంది. చిన్న చిన్న ప్రయాణాలుంటాయి. కుటుంబంలో వాగ్వివాదాలుంటాయి. భార్యాభర్తల మధ్య సంబంధం కొరవడుతుంది. నూతన గృహోపకరణాలు కొంటారు. వ్యాపారులకు సాధారణం. వృత్తిలోని వారికి లాభాలుంటాయి. ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్‌లుంటాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. విద్యార్థులకు బాగుంటుంది.



**కర్కాటకం**
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఎముకలకు, రక్తానికి సంబంధించిన బాధలుంటాయి. దూర ప్రయాణాలు వికటిస్తాయి. వాహనాలు జాగ్రత్తగా నడపాలి. కొత్త జీవిత విధానానికి ప్రారంభ సమయం. బంధుమూలక ధనాదాయం, వారి సహాయ సహకారాలుంటాయి. ఊపిరితిత్తులకు సంబంధించిన బాధలుంటాయి. ఇనుము, లోహాలు, సిమెంటు, గృహోపకరణాల వ్యాపారులకు చక్కనికాలం. ఉద్యోగులకు, రాజకీయులకు, విద్యార్థులకు బాగుంటుంది.



**సింహం**
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

కుటుంబంలో కలతలు తగ్గి సుముఖత ఏర్పడుతుంది. గృహోపకరణాలు, వాహనాలు అమ్ముతారు. భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. సోదరమూలక సహాయం అందుతుంది. జీవశక్తి కొంత తగ్గుతుంది. వ్యాపారులు ఉపాయంతో లాభపడతారు. ప్రభుత్వ విషయంలో జాగ్రత్త వహించాలి. వృత్తిపరులు, రాజకీయులు లాభపడతారు. గృహిణులకు, విద్యార్థులకు మంచి సమయం.



**కన్య**
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

నరాలకు, కంటికి సంబంధించిన అనారోగ్యం వుంటుంది. కుటుంబ సభ్యుల సహకారం వుంటుంది. ధనాదాయం బాగుంటుంది. వస్తు, వాహన, భూవసతులుంటాయి. రాజకీయులకు మంచికాలం. పేరు, ప్రతిష్టలు పెరుగుతాయి. వ్యాపారులకు నష్టాలుంటాయి. ఉద్యోగులు శ్రమకు గురవుతారు. ఖర్చుతో పాటు అధికారుల అనాదరణకు గురవుతారు. గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.

తేది 10-3-2007 నుంచి 16-3-2007 వరకు రవి, కుంభం మీనంలో; బుధ, రాహువులు కుంభంలో; శుక్రుడు మీనమేషాల్లో; కుజుడు మకరంలో; గురువు వృశ్చికంలో; శని కర్కాటకంలో; కేతువు సింహంలో; వృశ్చిక, ధనుర్మకర రాశుల్లో చంద్రుడు సంచరిస్తారు.

## పంచాంగం

5, 7తేదీల్లో ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య మీన లగ్నం, పగలు 11 నుంచి 12 గంటల మధ్య వృషభ లగ్నం, రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య కన్యా లగ్నంలో ఉపనయన, వివాహాలకు ముహూర్తాలున్నాయి. 11తేది మీన లగ్నం 6.30 నుంచి 7.30 మధ్య, వృషభ లగ్నం 10.30 నుంచి 11.30 గంటల మధ్య గృహారంభానికి, వివాహాలకు సుముహూర్తాలున్నాయి.

**మార్చి తిథులు**
**ఫాల్గుణ బహుళ**

| | | | |
|---|---|---|---|
| 10 శని | షష్టి | రా.7.15గం.ల | వ |
| 11 ఆది | సప్తమి | రా.8.48గం.ల | వ |
| 12 సోమ | అష్టమి | రా.9.42గం.ల | వ |
| 13 మంగళ | నవమి | రా.9.51గం.ల | వ |
| 14 బుధ | దశమి | రా.9.12గం.ల | వ |
| 15 గురు | ఏకాదశి | రా.7.44గం.ల | వ |
| 16 శుక్ర | ద్వాదశి | సా.5.35గం.ల | వ |

**పి.ఎం.గోపాలాచారి,**
16/1020, పొగతోట, నెల్లూరు – 1.



**తుల**
(చిత్త 3,4పా.,స్వాతి, విశాఖ1,2,3 పా.)

ధనకనక వస్తువాహనాలు సమకూర్చుకొంటారు. సంఘంలో పేరు, ప్రతిష్టలు లభిస్తాయి. అనుకొన్నవి సాధిస్తారు. హృదయకోశ అనారోగ్యం వుంటుంది. కుటుంబంలో అందరి సహకారం అందుతుంది. సంతానానికి అనారోగ్య సూచన. వ్యాపారులకు చక్కనికాలం. అన్నివిధాల, అన్నివైపుల నుంచి ధనాదాయం వుంటుంది. ఖర్చులు కనపడినా ఆదాయాన్ని మించవు. ఉద్యోగులకు శ్రమతో పాటు ప్రయోజనాలుంటాయి.



**వృశ్చికం**
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

శ్రమాధిక్యతతో పాటు ప్రతి విషయంలో వ్యయం కూడా వుంటుంది. ఆకస్మిక ధనలాభాలున్నా ప్రయోజనం శూన్యం. భార్యాభర్తల సంబంధం దెబ్బతింటుంది. చీకాకు, విసుగు ఎక్కువగా వుంటుంది. సోదరుల మూలంగా మనశ్శాంతి కొరవడుతుంది. కంఠం, భుజాలు, చెస్టుకు సంబంధించిన ఆరోగ్య బాధలుంటాయి. వ్యాపారులకు మిశ్రమ ఫలితాలు. రాజకీయులకు ఎదురు దెబ్బలుంటాయి. విద్యార్థులకు బాగుంటుంది.



**ధనుస్సు**
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

గడిచిన వారం కన్నా కొంతమేలు. ఆరోగ్య పరిస్థితి మెరుగు పడుతుంది. తల్లికి దూరంగా వుండే అవకాశాలున్నాయి. ధన విషయంలో కొంత ఇబ్బందులుంటాయి. సోదరుల సాయం అంది వస్తుంది. సంతాన మూలక సుఖం వుంటుంది. ఇతరుల ప్రమేయం లేకుండా మీ పనులు చూసుకోవడం మంచిది. వ్యాపారులు లాభదిశలో నడుస్తారు. ఉద్యోగులకు, గృహిణులకు, రాజకీయులకు, విద్యార్థులకు బాగుంటుంది.




**మకరం**
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

కోపావేశాలు ఎక్కువ. దూకుడు మాటలు తగ్గించుకోవాలి. అనవసరపు విషయాల్లో జోక్యం చేసుకోవద్దు. ధనాదాయం వుంటుంది. నూతన గృహోపకరణాలు కొంటారు. కుటుంబ సభ్యులతో వివాదాలుంటాయి. ఇరుగుపొరుగు వారు సక్రమంగా నడుచుకోరు. వ్యాపారులకు మంచికాలం. విలాస వస్తువులు అమ్మేవారికి మంచి సమయం. వృత్తిలోని వారికి చక్కని కాలం. ఉద్యోగులకు శ్రమకు తగ్గ ఫలితం వుంటుంది.



**కుంభం**
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

మానవ సంబంధాలు చక్కగా వుంటాయి. సోదరుల మూలంగా లాభాలుంటాయి. సంతానానికి వివాహ ప్రయత్నాలుంటాయి. భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. ఇనుము, ఇతర లోహాల వ్యాపారులకు అధిక లాభార్జన వుంటుంది. వృత్తిలోని వారు శాస్త్రీయ దృక్పథంతో పనులు నిర్వహిస్తారు. ఉద్యోగులకు అధికారులతో సత్సంబంధాలుంటాయి. విద్యార్థుల చదువు విషయంలో ప్రోత్సాహం వుంటుంది.



**మీనం**
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

తెలివిగా, చమత్కారంగా మాట్లాడి ధనార్జన చేస్తారు. సోదరుల వల్ల లాభాలుంటాయి. సంతానానికి మంచికాలం. మాతృసుఖం చక్కగా వుంటుంది. ఆరోగ్య విషయంలో మిశ్రమ ఫలితాలుంటాయి. వ్యాపారులకు మంచి లాభాలుంటాయి. వృత్తిలోని వారికి చక్కనికాలం. ఉద్యోగులకు కూడా కలిసివచ్చే కాలం. గృహిణులకు అన్నివైపులా మేలు జరుగుతుంది. విద్యార్థులకు చక్కగా చదువుకుంటారు. పరీక్షల్లో చక్కగా రాణిస్తారు.

## ఎవరికి వారే

8వ పేజీ కొరవ

కల్లక పోవచ్చు. ఆ నష్టం తెలుగుదేశం నుంచి తరలివచ్చే ఓట్లతో పూడిపోతుంది కాబట్టి, ఆయన రాఘవేంద్రరెడ్డి కంటే 100 ఓట్లకు పైన ఆధిక్యంలో వుంటారు.

ఈ నేపథ్యంలో సిపిఎం ఓట్లు చాలా కీలకం కాబోతున్నాయి. వారు కాంగ్రెస్‌తో కలిస్తే, ఇక శేషారెడ్డి గెలుపుకు ఢోకా వుండదు. తెలుగుదేశంతో జత కలిస్తే మాత్రం రాఘవేంద్ర అవకాశాలు మెరుగౌతాయి.

ఈ ఎన్నికను తన రాజకీయ భవిష్యత్తుకు పునాదిగా భావిస్తున్న రాఘవేంద్ర, ఏమిచేసి అయినా గెలవాలనే పట్టుదలతో వున్నారు. ఆర్థికంగా స్థితిపరుడు కాబట్టి, ఎంత ఖర్చుకైనా వెనుకాడక పోవచ్చు. ఎంత వరకు నిజమో తెలియదు కానీ, ఓటుకు లక్ష వరకు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాడట. ఆయన ఆ స్థాయి బంగారు పిచ్చుక కాబట్టే, తెలుగుదేశం పార్టీ ఆయన్ను కావలించుకుని తిరుగుతున్నది. అయితే తమ పార్టీ ఓట్లకు రాఘవేంద్ర నేరుగా సొమ్ము చెల్లించడాన్ని ఏ తెలుగుదేశం నేత కూడా అంగీకరించక పోవచ్చు. తమ చేతికి ఇస్తే, తామే పంచుతామన్నది వారి వాదన. ఇప్పటికే పార్టీ ఫండ్ క్రింద పెద్ద మొత్తం చేతులు మారిందని వినికిడి. కానీ నాయకుల చేతికి సొమ్ము లందితే ఏమి జరుగుతుందో తెలియని అమాయకుడేమీ కాదు రాఘవేంద్ర. దాదాపుగా అన్ని పార్టీల ఓటర్లు రాఘవేంద్ర తెచ్చి ఇవ్వబోయే సొమ్ము కోసం ఆవురావురుమంటూ ఎదురు చూస్తున్నారు.

మొత్తం మీద పరిస్థితి చూస్తే మాత్రం, సి.వి.శేషారెడ్డికి ఓటర్లలో విపరీతమైన సానుభూతి వ్యక్తమౌతున్నది. తెలుగుదేశంలో కూడా అది కన్పించడం విచిత్రం. నలభై ఏళ్ల పాటు ఒకే పార్టీని నమ్ముకుని, సాధారణ కార్యకర్త వలె జనంతో తిరిగినవాడికి ఒక అవకాశం వస్తే, డబ్బుకల్గిన వారందరూ కలిసి ఓడించడానికి ప్రయత్నించడం ఏమిటన్నది ఈ సానుభూతికి కారణం. అది నిజం కూడా. శేషారెడ్డి 1958లోనే పంటపాలెం సర్పంచ్‌గా గెలిచాడు. అప్పటి నుంచి కాంగ్రెస్‌లోనే వున్నాడు. ఏ రోజు ప్రక్క చూపులు చూడలేదు. చంద్రబాబు అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాలలో డిసిసి అధ్యక్షుడిగా ఆయన ఎన్ని వుద్యమాలు నడిపాడో, ధర్నాలు చేశాడో, ఎన్నిసార్లు పోలీసు లాఠీ దెబ్బలు తిన్నాడో లెక్కలేదు. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం అంతగా శ్రమించిన వ్యక్తిని పార్టీలోని వారే వ్యతిరేకించడం ఏ రాజకీయ న్యాయం అవుతుందని ప్రశ్నిస్తున్నారు ఓటర్లు. ఈ సానుభూతే చివరకు శేషారెడ్డికి విజయ సోపానం కాబోతుంది.

గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No: 117/2005 :: O.S.No:32/2003
పసుపర్తి వెంకట నారాయణ రావు... డిక్రీహోల్డర్
VS
అన్నం వెంకటరమణయ్య... జడ్జిమెంట్‌డేటారు
వేలం ప్రకటన
[illegible]
SCHEDULE
Nellore District Registration - Naidupeta Sub-Registration - Naidupeta Mandal - Chegurupadu Panchayat - Chegurupadu Village - The lands situated which belongs to the Judgement debtor / Defendant as follows:

| S.No: | Patta No: | Survey No: | Extent AC. Cents | Enjoyment |
|---|---|---|---|---|
| 1. | 228 | 103/7B | 1-90 | Full |
| 2. | 228 | 1112/2B | 1-50 | Full |
| Total Extent | | | AC3-40 cents | |

Decree Holder Value : Rs.90,000-00
Amsena Value : Rs.2,04,000-00
G.V.S.K. Kishore, Advocate for Decree Holder

## కౌన్సిల్ కథ

9వ పేజీ కొరవ

### శాసనమండలి కొత్త చట్టం

రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం ఆదేశాల మేరకు భారత ప్రభుత్వ లా అండ్ జస్టిస్ (లెజిస్లేటివ్) శాఖ జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ యాక్టు 2005-2006 ప్రకారం శాసన మండలి పునరుద్ధరణకు అనుమతి లభించింది.

భారత రాజ్యాంగ చట్టం ఆర్.పి యాక్ట్ 1950,51,ఎన్నికల నిబంధనలు-1961 ప్రకారం ఈ ఎన్నికల నిబంధనలను రూపొందించారు. సర్పంచులకు ఓటు హక్కు మినహా మిగతావన్నీ పై యాక్టు ప్రకారమే యథాతథంగా కొత్త యాక్టులో పొందుపర్చారు.

రాష్ట్రపతి ఆదేశం ప్రకారం భారత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెవన్ చతుర్వేది ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం శాసనమండలి నియోజక వర్గాల పునర్విభజన చట్టం-2006 క్రింద మూడు విభాగాలుగా సభ్యులను విభజించారు. అందులో ఒకటి పట్టభద్రుల నియోజక వర్గాలు, రెండవది ఉపాధ్యాయ నియోజక వర్గాలు, మూడోది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల నియోజకవర్గాలు.

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎన్నుకునే నియోజకవర్గాలను విభజించారు. దీని ప్రకారం శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఒక్కో శాసన మండలి సభ్యుడిని ఎన్నుకుంటారు. విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా, అనంతపురం, హైదరాబాద్ జిల్లాలకు చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఇద్దరు శాసనమండలి సభ్యుల చొప్పున ఎన్నుకుంటారు.

ఇక పట్టభద్రుల నియోజకవర్గంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలకు కలిపి ఒక శాసన మండలి సభ్యుడిని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు కలిపి. మరో శాసనమండలి సభ్యుడిని, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఒకరిని, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు కలిపి ఒకరిని, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు కలిపి ఒక సభ్యుడిని, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కలిపి ఒక పట్టభద్రుడిని ఎన్నుకుంటారు. మెదక్, ఆదిలాబాద్, నిజామా బాద్, కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్లు కలిపి ఒక అభ్యర్థిని ఎన్నుకుంటారు. అలాగే ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్లు ఒక అభ్యర్థిని ఎన్నుకుంటారు. ఇదే పద్ధతిలో ఉపాధ్యాయ నియోజకవర్గాలకు శాసన మండ లికి ఎనిమిది మంది సభ్యులను ఎన్నుకుంటారు.

## చంద్రబాబు

మొదటి పేజీ కొరవ

మాట్లాడలేని, కార్యకర్తలతో పలకరింపులు చేయని, ప్రభుత్వంతో పోరుకు సిద్ధపడని మైనారిటీ నాయకుడిని అభ్యర్థిగా ఎంపిక చేయడం ఎందుకు అన్నది ప్రశ్న. చంద్రబాబు నుంచి అటువంటి ప్రశ్నలకు ఎప్పుడూ సమాధానాలు రావు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలుగుదేశం తరపున వీధి పోరాటాలకు కూడా తెగబడి, ప్రతిదాడులు చేస్తున్న నన్నపనేని రాజకుమారి శాసనమండలి కోసం చాలా ఆశ పడ్డారు. కానీ ఆమెకు ఎగనామం పెట్టాడు చంద్రబాబు. ఆ దుంఖః తట్టుకోలేక పార్టీ ఆఫీసులోనే భోరుమని ఏడ్చారామె. గుంటూరు జిల్లాకు చెందిన ఒక మైనారిటీ నేత కూడా విషణ్ణ వదనంతో పార్టీ ఆఫీసు నుంచి వెళ్లిపోయారు. కడియం శ్రీహరి వంటి వారికి కూడా ఈ ఎంపికలు మనస్థాపం కల్గిస్తున్నాయి. మొత్తం మీద అసంతృప్తుల విషయంలో అధికారంలో వున్నా లేకున్నా ఒకటే అని నిరూపిస్తున్నది తెలుగుదేశం పార్టీ.

# "ఐశ్వర్య"మా? దరిద్రమా??



ధూమ్-2లో మంచి జంటగా వెండితెరపై ముద్దులు కురిపించిన హృతిక్ రోషన్ - ఐశ్వర్యారాయ్‌ను ప్రేక్షకులు మరువలేకుంటే, హృతిక్ రోషన్ మాత్రం ఆమెపై నిప్పులు కురిపిస్తున్నాడు. అభిషేక్ - ఐశ్వర్య పెళ్లి చేసుకోగానే అమితాబ్‌కు గతంలోలా మళ్లీ అధోగతి పట్టడం ఖాయం. కారణం దరిద్రదేవత చాలా స్ట్రాంగ్‌గా ఐశ్వర్య రూపంలో అమితాబ్ కుటుం

## నిప్పులు కక్కిన హృతిక్

బాన్ని మాస్టర్ ప్లాన్‌తో పట్టేసిందంటున్నాడు. హృతిక్ ఈ విధంగా బరస్టవడంపై అభిషేక్ తనకు పోటీ అనే జలసీ భావంతో అంటున్నాడని కొంత



మంది అంటుంటే - ఐశ్వర్యకు అభిషేక్‌తో పెళ్లి అనుకుంటున్నప్పటి నుండే ఐశ్వర్య ధూమ్-2 చిత్రంలో తనతో సరిగ్గా నటించలేదన్న బాధతో ఈ విధంగా అంటున్నాడని కొందరంటున్నారు.

# ఇషా నిషాలో ప్రభుదేవా

గతంలో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, ఇప్పుడు శంకర్‌దాదా జిందాబాద్ చిత్రాలకు దర్శకత్వం వహిస్తున్న ప్రభుదేవాపై బాలీవుడ్ హీరోయిన్లు మూకుమ్మడిగా పడిపోతున్నారు. తెలుగు, తమిళ చిత్రాల్లో అవకాశాల కోసమేనని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకొంటాం. ఇషాడియోల్ అయితే అడుగు ముందుకేసి తాను ప్రభుదేవా తదుపరి చిత్రంలో దక్షిణాదిలో నటిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. బాలీవుడ్‌లో ఇషా తన టీనేజ్ అందాలతో ఊపేయాలనుకొన్నా కాలం కలిసి రాలేదు. దీంతో పట్టువదలని విక్రమార్కునిలా ఈసారి ప్రభుదేవా అస్త్రంతో ముందుకు సాగాలనుకొంటుంది. చూడాలి ప్రభుదేవా ఈమెకు ఛాన్స్ ఇస్తాడో లేదో?



# దేనికైనా రెడీ

అందాలనటి త్రిషకు కొన్ని వింత అలవాట్లున్నాయి. వీటిగూర్చి ఆమె చెబుతూ ఎంత బిజీగా వున్నా, ఎంత టైమైనా నా గదిని నేనే శుభ్రం చేసుకుంటాను. ఆ తర్వాత స్నానం చేస్తా. తింటా... నిద్రపోతా... లేడీ విలన్ పాత్ర నాకిస్తే తప్పకుండా చేస్తాను. నటనకు సవాలుగా వచ్చిన ఏ పాత్రయినా చేస్తాను. గుప్త్ చిత్రంలో కాజోల్ చేసిన పాత్ర ఎవ రైనా మరువగలరా? వడయప్పాలో రమ్యకృష్ణ చేసిన నీలాంబరి పాత్ర కూడా అంతే. సినీ నటులు ప్రైవసీ పోయిందంటుంటారు. నేను జాలీగా హోటల్, పార్క్, సినిమా, బీచ్‌లకు తరచూ చెక్కేస్తుంటానంది. పెళ్లంటే బానిసత్వమని భావించేవారు పెళ్లి చేసుకోనేకూడదు. పరస్పర అవగాహన కలిగి వుంటే పెళ్లి ఒక స్వర్గమే అవుతుందంది త్రిష.

# అతనెవరో చెప్పను



విశ్వసుందరి సుస్మితాసేన్ నిరంతరం వార్తల్లో వుంటుంది. పెళ్లి కాకుండానే ఓ అమ్మాయిని పెంచుకొంటుందావిడ. ఈ అందాల భామ గతంలో రణదీప్‌హుడా, మానవ్ మీనన్‌లతో ప్రేమలో పడింది. ముచ్చటగా మూడోసారి ఇంకొకరిని ప్రేమిస్తున్నానంటుంది. ఈ విషయమై మాట్లాడుతూ ఇప్పుడు నాకు 31 ఏళ్లు. జీవితంలో ఎదురైన అనుభవాలే నాకు పాఠాలు నేర్పాయి. ప్రస్తుతం నేను ప్రేమిస్తున్న వ్యక్తికి నేనంటే చాలా ఇష్టం. అతను ఎవరనేది మాత్రం చెప్పను. ప్రేమ వ్యవహారాన్ని పదిమందీ చర్చించడం నాకు ఇష్టం లేదు. ఇతరులకు ఇబ్బంది కలిగించే పనిని చేయను. ప్రేమ, పెళ్లి విషయాలు మన విధిరాత ప్రకారం జరుగుతాయన్నది నా విశ్వాసం. నాకు ఇమేజ్ ముఖ్యం కాదు. నా ప్రేమ, పెళ్లికి ఇమేజ్ ఆటంకం అవుతుందని నేననుకోవడం లేదు. పెళ్లి జరిగాక ఆనందంగా కాపురం చేస్తున్న తారల్లో నాకు మాధురీ దీక్షిత్ ఎంతగానో నచ్చింది. ఆమె తన పిల్లలు, భర్తతో హాయిగా కాపురం చేస్తోంది. వివాహ వ్యవస్థ మీద నాకు చాలా గౌరవముందని చెప్పుకొచ్చింది ఈ బాలీవుడ్ భామ.

# అతడే ఇష్టం



బాలీవుడ్‌లో సెక్సీగాళ్ నేహాధూపియా, స్క్వాష్ ఛాంపియన్ రిత్విక్ భట్టాచార్యతో కలిసి తిరుగుతుంది. ఈ విషయమై మాట్లాడుతూ మా మధ్య గొప్ప బంధం వుంది. అయితే ఆ బంధాన్ని విడమర్చి చెప్పలేను. మేమిద్దరం కలిసి చాలాసేపు గడుపుతున్నాం. ప్రత్యేకించి రిత్విక్ ముంబైలో వుండే సమయాల్లో నేనతన్ని విడిచి పెట్టడం లేదు. నా జీవితంలో అతి సన్నిహితంగా వచ్చిన వ్యక్తి అతనే. నటిగా నేను స్ట్రగుల్ అవడం అతను చూశాడు. ప్రస్తుత స్థాయికి అతను ఎలా ఎదుగుతూ వచ్చాడో నేను చూశా. మా కెరీర్‌లో మేం చెప్పుకోదగ్గ స్థాయికి ఎదిగాం. అతనితో వుండటాన్ని నేను ఇష్టపడతా. అతను చక్కని సహవాసగాడు అని చెప్పుకొచ్చింది నేహా.


ఏ దేశ మేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం




డెబ్బయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 31-3-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక



## సిటీ కేబుల్ సూపర్ తంబోల

జమీన్‌రైతు

జమీన్‌రైతు,
సిటీ కేబుల్
(ఎసిఎన్‌టివి ఛానల్)

సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు
సూపర్ తంబోల గేమ్ ప్రసారమౌతుంది!

ఫుల్ హౌస్‌కు బహుమతి
కలర్ టివి



మూడు 'రో'లకు మూడు బహుమతులు
'టాప్ రో' విజేతకు సెల్‌ఫోన్
'మిడిల్ రో' విజేతకు ఇన్‌స్టెంట్ వాటర్ హీటర్
'బాటమ్ రో' విజేతకు గిఫ్ట్ ఓచర్

ఈ గేమ్‌లో పాల్గొనడం చాలా సులభం. జమీన్‌రైతు వారపత్రికతో పాటుగా లభించే గేమ్ కూపన్ సేకరించండి. ప్రతి టిక్కెట్‌పైన సీరియల్ నంబరు, గేమ్ ఆడవలసిన తేది వుంటాయి. టివి ఛానల్‌లో యాంకర్ ప్రకటించే నంబర్లను మీ దగ్గరున్న టిక్కెట్‌లోని నంబర్లతో పోల్చుకోవాలి. ఆమె చెప్పిన నంబరు మీ టిక్కెట్‌లో వుంటే - పేనాతో గుర్తు పెట్టండి! ఇట్లా గుర్తు పెట్టిన నంబర్లు ఒక వరుసకు సరిపోతే - ఒక 'రో' పూర్తి అయినట్లు లెక్క; మొత్తం మూడు వరుసలలోని నంబర్లకు సరిపోతే, ఫుల్ హౌస్ గెల్చుకున్నట్లు లెక్క. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తి కాగానే 2332399 నంబరుకు ఫోన్ చేసి, మీ టిక్కెట్ నంబరు చెప్పాలి. ఎవరు ముందుగా ఫోన్ చేస్తే వారికే బహుమతి. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తికాక మునుపే ఫోన్ చేస్తే - కంప్యూటర్‌లో ఆ విషయం తెలిసిపోతుంది. తప్పుడు సమాచారం ఇచ్చిన టిక్కెట్లు బహుమతికి అనర్హమౌతాయి. అందువల్ల ఆ పొరపాటు చేయవద్దు. తతిమా వివరాలు టిక్కెట్ వెనుకవైపు వున్నాయి.

జమీన్‌రైతు వార పత్రికలో మాత్రమే
టిక్కెట్లు లభిస్తాయి.

### జిల్లా కాంగ్రెస్ పార్టీలో...

# ఎవరికి వారే యమునా తీరే!

శాసనమండలి స్థానిక సంస్థల స్థానానికి జరుగనున్న ఎన్నిక జిల్లా కాంగ్రెస్ రాజకీయాలను కల్లోల పరుస్తున్నది. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డికి వ్యతిరేకంగా ముఠా కట్టిన ఎమ్మెల్యేలు, కేంద్రమంత్రి



పనబాక లక్ష్మి తమ రాజకీయ దాడులకు ఈ ఎన్నికను ఆయుధంగా మలచుకోవడమే అందుకు కారణం. ఈ స్థానానికి మాజీ డిసిసి అధ్యక్షుడు, జిల్లాలోని కాంగ్రెస్ వాదులందరిలోకి సీనియర్ అయిన సి.వి.శేషారెడ్డిని అధికార

## రాఘవేంద్రను అక్కున చేర్చుకొన్న దేశం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది నాయకత్వం. గత శాసనసభ ఎన్నికలలో సర్వేపల్లి శాసనసభ స్థానం నుంచి ఆయనకు దక్కవలసిన టిక్కెట్‌ను, అప్పుడే తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లోకి ప్రవేశించిన ఆదాల ప్రభాకరరెడ్డికి ఇవ్వవలసి రావడంతో, అందుకు పరిహారంగా శాసనమండలి నుంచి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చి వుండినాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి. ఆ మాటను నిలబెట్టుకుని, ఇప్పుడు ఈ అవకాశం ఇచ్చారాయన. అయితే ఆదాల ప్రభాకరరెడ్డికి ఇది ఎంతమాత్రం ఇష్టం లేదు. శేషారెడ్డి ఎమ్మెల్సీ అయితే, సర్వేపల్లిలో ఎమ్మెల్యేగా తన ప్రాభవం మసకబారుతుందన్నది ఆయన భయం.



కాంగ్రెస్ కార్యకర్తలలో చీలిక తెచ్చి, తనకు పోటీగా వర్గం నడుపుతాడన్నది ఆయన సందేహం. అందువల్ల శేషారెడ్డికి టిక్కెట్ ఇవ్వడానికి లేదని ముఖ్యమంత్రిని, జనార్దనరెడ్డిని కలిసి విన్నవించాడు. కానీ వారిద్దరూ ఆయన మాట ఖాతరు చేయలేదు. దానితో ఆనం సోదరులు, కేంద్రమంత్రి పనబాక లక్ష్మి జిల్లాలోని మరి నలుగురు ఎమ్మెల్యేలను కూడగట్టి, ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి హెచ్చరిక జారీ చేశారు. శేషారెడ్డికి ఇస్తే మర్యాదగా వుండదన్నట్లుగా మాట్లాడారు. సహజంగానే ఈ బెదిరింపు ముఖ్యమంత్రి మనసును చివుక్కుమనేట్లు చేసింది. వారంత గట్టిగా చెప్పినా ఆయన శేషారెడ్డికి టిక్కెట్ ఇచ్చారు. ఈ ఎమ్మెల్యేల కూటమి దాన్ని తమ తలకొట్టిపడేసే అవమానంగా భావించింది. ముఖ్యమంత్రి చెప్పినా, ఎన్నికలలో శేషారెడ్డిని ఓడించి తీరుతామని ప్రతిజ్ఞలు చేశారు. ముఖ్యమంత్రి మనల్నేమి చేస్తాడని బీరాలు పలికారు. స్వతంత్రుడిగా రంగంలోకి దిగిన ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామరెడ్డి కుమారుడు రాఘవేంద్రరెడ్డిని తమ అక్కున చేర్చుకున్నారు. అటు ఆదాల ప్రభాకరరెడ్డికి ఇటు ఆనం సోదరులకు ముఖ్యమంత్రి సున్నితమైన హెచ్చరిక చేశాడు, ఈ పార్టీ ద్రోహం మానుకోమని. వారు లెక్క చేయలేదు. చివరి ప్రయత్నంగా మొన్న 2తేది జిల్లా ఎమ్మెల్యేలందరినీ తన పేషీకి పిలిపించి, సమావేశం జరిపాడు. అక్కడ ఆనం సోదరులు రెచ్చిపోయి మాట్లాడారు. తాము ముఖ్యమంత్రి సమక్షంలో, ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో వున్నామన్న మాట విస్మరించి, పెద్ద గొంతుకతో చదువుల మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి మీద విరుచుకు పడ్డారు. 'జమీన్‌రైతు' వార పత్రికను శాపనార్థాలు పెట్టారు. జనార్దనరెడ్డిని హేళనగా మాట్లాడారు. అదే సమావేశంలో వున్న పంచాయతీ మంత్రి జెసి దివాకరరెడ్డి సముదాయించబోతే, ఆయన్నూ కసురుకున్నారు. శేషారెడ్డికి మేమెందుకు చేయాలి అని ఎదురు ప్రశ్నించారు. వారి తీరుకు ముఖ్యమంత్రి ముఖంలోనే రంగులు మారాయి. పూర్తిగా అదుపు తప్పి పోయారన్న వుద్దేశంతో, ఆ సమావేశాన్ని అర్థాంతరంగా రద్దు చేసి, వెళ్లిపోయారు ముఖ్యమంత్రి.

ఆ తర్వాత కూడా వారి ధోరణి ఎంతమాత్రం మారలేదు. 4తేది రాత్రి నెల్లూరు సంతపేటలోని ఆనం రామనారాయణరెడ్డి ఇంట్లో జరిగిన ఓటర్ల పరిచయ విందు సమావేశంలో సి.వి. శేషారెడ్డిని అవమానించి వినోదించారు సోదరులిద్దరూ. ఓటు అడిగిన పాపానికి ఆయన్ను మాటలతో తూట్లు పొడిచారు. శేషారెడ్డికి దేముడు భూదేవికున్నంత సహనం ఇచ్చాడు కాబట్టి సరిపోయింది కానీ, లేకుంటే మీరూ వద్దు, మీ ఓట్లూ వద్దు అని చెప్పి లేచి వచ్చేయవలసిన పరిస్థితి. కేంద్రమంత్రి పనబాక లక్ష్మి మరొక ప్రక్క తనకంటూ ఓట్లేమీ లేకపోయినా, జిల్లా అంతా తిరిగి, అందరు ఎమ్మెల్యేలకూ సందేశాలిచ్చి మరీ శేషారెడ్డిని ఓడించమని ప్రాధేయపడుతున్నారు.

ఈ పరిణామాలతో జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు కల్లోలభరితం అవుతున్నాయి. ఇంతకాలం గ్రూపులు, వాటి మధ్య స్పర్థలు వున్నా, అందరూ ముఖ్యమంత్రి మాటకు కట్టుబడే పద్ధతి అమలులో వుండేది. ఇప్పుడది మాయమైంది. ముఖ్యమంత్రిని గద్దెపోత క్రింద తీసి పారేసి, తమ స్వంత రాజకీయ అజెండా అమలు చేస్తున్నారు ఈ ఎమ్మెల్యేలు. ఇంతకాలం ఎన్ని సమస్యలున్నా నేదురుమల్లి జనార్దనరెడ్డి పెద్దరికాన్ని గౌరవించి, ఎన్నికల సమయంలో ఒక త్రాటి మీద నడిచేవారు. మొన్నటి జిప



ఎన్నికలలో కూడా అదే జరిగింది. కానీ ఇక నుంచి అట్లా ఒకరినొకరు గౌరవించుకునే పరిస్థితి, కలిసి వుండే సూచన కన్పించడం లేదు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా నడవబోతాయి ఇక ముందు జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు.

స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నిక రసవత్తరంగా నడుస్తున్నది. అధికార కాంగ్రెస్ అభ్యర్థి సి.వి.శేషారెడ్డి, తిరుగుబాటు అభ్యర్థి బి.రాఘవేంద్రరెడ్డిల మధ్య హోరాహోరీ పోరు నడుస్తున్నది. తెలుగుదేశం పార్టీ మద్దతు లభించడంతో రాఘవేంద్ర గట్టి పోటీ ఇవ్వగలుగుతున్నాడు. జిల్లాలో ఈ స్థానానికి సంబంధించి మొత్తం 796 మంది ఓటర్లున్నారు. ఎమ్పీటీసి, జడ్పీటీసి సభ్యులు, మునిసిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఛేర్మన్, మేయర్లు, మునిసిపాలిటీలలో సభ్యత్వం కల్గిన ఎమ్మెల్యేలు ఇందులో ఓటర్లు. వీటిలో కాంగ్రెస్‌కు 437 మంది వున్నారు; తెలుగుదేశం



పార్టీకి కేవలం 297 మంది మాత్రమే వున్నారు. రెండు పార్టీల మధ్య తేడా 140 ఓట్లే. అంత తేడా వుంది కాబట్టి, కాంగ్రెస్ అభ్యర్థి సునాయాసంగా గెలవాలి. కానీ పరిస్థితి అంత సులభంగా, నల్లేరు మీద నడకగా లేదు. ఈ రెండు పార్టీలు కాక, సిపిఎంకు 25, సిపిఐకి 2, బిజెపికి 12, వంటేరు వేణుగోపాలరెడ్డి ప్యానెల్‌కు 4, స్వతంత్రులు 29 మంది వున్నారు. సిపిఐ ఓట్లు సహజంగానే కాంగ్రెస్‌కు కలుస్తాయి. సిపిఎం విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. తెలుగుదేశం పార్టీకి స్వంతంగా అభ్యర్థి వుండి వుంటే, రాష్ట్రంలో ఇప్పుడు ఆ రెండు పార్టీలు చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతున్నాయి కాబట్టి, అటే వెళ్లి వుండేవారు. కానీ రాఘవేంద్రకు తెలుగుదేశం పార్టీ బయట నుంచి మద్దతు ఇస్తున్నదే తప్ప, తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించలేదు. రాఘవేంద్ర ఒంట్లో ప్రవహించేది కాంగ్రెస్ రక్తం. అందువల్ల రేపు ఒకవేళ ఆయన గెలిచినా కాంగ్రెస్ గూటిలో చేరడానికే అవకాశాలు ఎక్కువని భావించడమే తప్ప, తెలుగుదేశం వాదిగా కొనసాగే పరిస్థితి లేదు. అందువల్లనే రాఘవేంద్రకు మద్దతు ఇవ్వడానికి జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి మూడు నాలుగు రోజుల పాటు తటపటాయించాడు. ఏ నిర్ణయం తీసుకొంటే ఏ ప్రతిస్పందన వస్తుందో అని సందేహించాడు. చివరకు రాఘవేంద్రను సమర్థించాలని తీర్మానం చేసినా, దాని పట్ల జిల్లా తెలుగుదేశం పార్టీలో తీవ్రమైన ప్రతిఘటన ఎదురౌతున్నది. చాలా మంది మాజీ ఎమ్మెల్యేలు అయిష్టత వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలోనే అంత అయోమయం వున్నప్పుడు తామెందుకు తొందరపడి ఆ పార్టీ నిర్ణయాన్ని అనుసరించాలి అన్నది సిపిఎం భావన. వారి నిర్ణయం పెండింగ్‌లో వుంది.

బిజెపి మీద ఎవరికీ పట్టు లేదు. ఉన్న కొద్ది మంది ఓటర్లు తమ స్వంత శక్తితో గెలిచిన వారే తప్ప పార్టీ ప్రభా

## అయినా గెలిచేది సి.వి.శేషారెడ్డే!

వంతో కాదు. అందువల్ల వారిని ఫలానా వారికే ఓటు వేయాలని నిర్బంధించే పరిస్థితిలో బిజెపి జిల్లా నాయకత్వం కానీ, రాష్ట్ర పెద్దలు కానీ లేరు. ఏ అభ్యర్థితో ఎవరికి మొగమాటం వుంటే వారికి దక్కుతాయి అవి. స్వతంత్రులలో రెండు పార్టీలకు చెందిన వారూ వున్నారు. ఎవరెటు మొగ్గు చూపుతారో చెప్పడం కష్టం.

రాఘవేంద్ర అభ్యర్థిత్వం విషయంలో ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు నిర్ణయం కీలకమైనది. ఆయన ప్రేరణతోనే రాఘవేంద్ర నామినేషన్ వేశారు. అయితే పోటీ కోసం నామినేషన్ వేయించలేదని; ఆనం సోదరులు, జిల్లా కలెక్టర్ రవిచంద్ర తనను పెదుతున్న బాధలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుక వెళ్లాలన్నది మాత్రమే తన వుద్దేశమని; కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాఘవేంద్రను తమ అదుపులోకి తీసుకుని, తిరుగుబాటుకు ప్రేరేపించారని కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఆవేదన చెందుతున్నాడు. ఆత్మకూరు రాజకీయాలలో రాఘవేంద్ర కుటుంబం తనను అనుసరించి పోతున్నది కాబట్టి, రాఘవేంద్రను సమర్థించాలా; తనను నమ్మి తనకు కాంగ్రెస్‌లో గౌరవ స్థానం ఇస్తున్న ముఖ్యమంత్రి, నేదురుమల్లి జనార్దనరెడ్డిల మాట మన్నించాలా అన్న డోలాయమానంలో ఇబ్బంది పడుతున్నాడాయన. ఆ ఊగిసలాటలో మూడు రోజుల పాటు ఎవరికీ కన్పించకుండా ముఖం తప్పించాడు కూడా. ఇప్పుడు తాజాగా మాత్రం కాంగ్రెస్ అభ్యర్థికే మద్దతు పలకాలని నిర్ణయించుకున్నట్లు చెప్తున్నారు.



అదే జరిగితే రాఘవేంద్ర అభ్యర్థిత్వం ఇరకాటంలో పడిపోయినట్లే లెక్క. లక్ష్మయ్యనాయుడు ఓట్లు ఆయనకు దక్కుతాయనే నమ్మకంతోనే తెలుగుదేశం పార్టీ ఆయనకు మద్దతు పలికింది. అది లేనప్పుడు, ఇక ఎంత ప్రాకులాడినా ఫలితం ఏమిటన్నది ప్రశ్న. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకరరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కేంద్రమంత్రి పనబాక లక్ష్మి తనకు తప్పకుండా సహాయం చేస్తారన్న నమ్మకంతో వున్నాడు రాఘవేంద్ర. కానీ వారి మీద ముఖ్యమంత్రి నిఘా వుంది.

బాహాటంగా కాంగ్రెస్‌కు వ్యతిరేకం చేయగలిగిన పరిస్థితిలో వారున్నారని భావించలేము. చివరి రోజు తమకు నమ్మకస్తులనుకున్న వారి చెవిలో ఓటు అటు వేయమని చెప్పడం జరగవచ్చు. అందువల్ల వారి వెన్నుపోట్ల ప్రభావం చాలా పరిమితంగా వుండబోతుంది. ఎంత తెలివిగా పన్నాగం నడి



పినా అందరూ కలిసి 50 లేదా 60 ఓట్లకు మించి ప్రక్కకు తప్పించే అవకాశం లేదని అంచనా. అదే సమయంలో తెలుగుదేశం పార్టీలో కూడా అంతే స్థాయిలో లుకలుకలున్నాయి. అందువల్ల వారి నుంచి కూడా 50 నుంచి 60 ఓట్ల వరకు ఇటు పడవచ్చునని అంచనా. కాంగ్రెస్ ఎమ్మెల్యేల వెన్నుపోట్ల వల్ల కోల్పోయే ఓట్లకంటే మించి రెండు పార్టీల మధ్య తేడా వుంది కాబట్టి, దానివల్ల శేషారెడ్డికి ఇబ్బంది

తరువాయి 6వ పేజీలో

# కౌన్సిల్ కథ

సరిగ్గా 22 ఏళ్ల తర్వాత శాసనమండలి కొలువు దీరనుంది. 27 ఏళ్లు అప్రతిహతంగా కొనసాగి ఎన్టీఆర్ పుణ్యమా అని ఒక్క కలంపోటుతో రద్దు కాబడిన శాసనమండలి పునరుద్ధరణ ఎట్టకేలకు జరిగిం ది. 1958లో అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి హయాంలో శాసనమండలి ఏర్పాటు జరిగింది. ఆది నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి స్వాతంత్ర్య సమర యోధులకు, సాహితీవేత్తలకు, కళాకారులకు ఆతిథ్యమిచ్చింది. రాజీపడని నాటి తరం నేతలు నైతిక విలువలకు ప్రాణం పోసి,

## శాసనమండలి ఖర్చు 12 కోట్లు

శాసన మండలి నిర్వహణకు ఏడాదికి 12 కోట్ల 31 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. ఈ మొత్తాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. సభ్యుల జీతభత్యాలకు 5 కోట్ల 24 లక్షలు, సభా ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల జీతభత్యాలకు కోటీ 10 లక్షల రూపాయలు ఖర్చౌతుందని అంచనా.

చట్టసభల విలువలను, ఔన్నత్యాన్ని కాపాడారు. కానీ విలువలకు తావులేని రాజకీయాలకు నెలవుగా మారిన ప్రస్తుత తరుణంలో ఈ మండలి మాజీ నేతలకు, వృద్ధులకు పునరావాసం కాబోతోంది.

1950లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన నీలం సంజీవరెడ్డి పదవిని అధిష్టించిన వెంటనే కౌన్సిల్‌పై చర్చ జరిగింది. అదే ఏడు డిసెంబర్ నాల్గోతేదీన సాయంత్రం మూడు గంటల నుండి మరుసటి రోజు సాయంత్రం వరకూ కౌన్సిల్‌పై అసెంబ్లీ స్పీకర్, విశాలాంధ్ర ఉద్యమకర్త అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతన సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఆ తర్వాత మళ్లీ రెండోసారి ముఖ్యమంత్రి అయిన నీలం సంజీవరెడ్డి కౌన్సిల్ ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. అప్పటి నుండి 26 ఏళ్ల పాటు శాసనమండలి, శాసన సభ సంయుక్తంగా పనిచేశాయి.

మహానటుడు ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో శాసనమండలి తీరుపైనే దృష్టి పెట్టారు. అసెంబ్లీ, శాసనమండలిలలో ప్రజాధనం విపరీతంగా దుర్వినియోగమవుతుండటాన్ని ఆయన గమనించారు. శాసన మండలి నిర్వహణ వల్ల వ్యయమే తప్ప ఎలాంటి లాభం లేదని ఆయన భావించారు. అప్పటికే కొన్ని రాష్ట్రాల్లో శాసనమండలిని రద్దు చేశారు. కేవలం శాసనసభ ఒక్కటే సమర్థవంతంగా పనిచేయడాన్ని గమనించి, మండలి ఉపయోగం లేదని భావించి మనరాష్ట్రంలో కూడా శాసనమండలిని రద్దు చేయాలని యోచించారు. 1985 ఏప్రిల్ 30న కౌన్సిల్ రద్దుకు తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది. ఈ అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపారు. రాష్ట్రపతి ఆమోదముద్రతో శాసనమండలి రద్దయ్యింది.

వాస్తవానికి ఎన్టీఆర్ ఆలోచన వేరేగా ఉంది. అప్పట్లో శాసనమండలిలో సభ్యులు ఎక్కువమంది కాంగ్రెస్ వారే. ప్రతీ బిల్లుపై శాసనమండలిలో చర్చ జరగాల్సిందే. మండలి ఆమోదం పొందాల్సిందే. శాసనమండలి తమ పాలనా వ్యవహారాల్లో ఎక్కడ జోక్యం చేసుకుంటుందోననే బెంగ. రెండు సభల్లో చర్చ జరగాల్సిన బిల్లులు, ఆర్డినెన్స్‌లను కాంగ్రెస్ ఎక్కడ అడ్డుకుంటుందోనని వెగచి, దీన్ని రద్దు చేస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని ఎన్టీఆర్ తలపోస్తూ ఉభయతారకంగా ప్రజాధనం అధికంగా వ్యయమవుతుందంటూ దీన్ని ఏకంగా రద్దు చేయించారు. అప్పట్లో అన్ని పార్టీల ఆమోదం ఎన్టీఆర్‌కు లభించింది. అయితే ఎన్టీఆర్ మంత్రివర్గ సభ్యులు శాసనమండలి రద్దును వ్యతిరేకించారు. అయినా ఎన్టీఆర్ ఎవరి మాటా వినకుండా రద్దువైపు మొగ్గు చూపారు.

22 ఏళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వం గానీ, మధ్యలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గానీ శాసనమండలి గురించి పట్టించుకోలేదు. గత ఎన్నికల్లో శాసనమండలి ప్రస్తావన కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. వైఎస్ నాయకత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ శాసనమండలి ఊసు తీసుకొచ్చింది. 2005 డిసెంబర్ 15న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి పునరుద్ధరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. దీనితో కౌన్సి ల్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థిత్వాన్ని కోరేవారి తాకిడి అధికంగా ఉండటం, తెలంగాణ రాష్ట్ర సమితి, సిపిఎం, సిపిఐ పార్టీలతో పొత్తు తదితర కారణాల వల్ల చాలా మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు పోటీ చేయలేకపోయారు. వీరిని బుజ్జగించేందుకు అధిష్టానం అనుమతితో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శాసనమండలి పునరుద్ధరణపై హామీ ఇచ్చారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా విజయం సాధించడంతో శాసనమండలి అభ్యర్థిత్వాన్ని కోరే వారి సంఖ్య పెరిగింది. అంతేగాక కనీసం నలుగురిని మండలి నుండి మంత్రివర్గంలో తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రకటించడంతో ఇది చాలా మందిలో ఆశలు రేకెత్తించింది.

### ఎన్నికల షెడ్యూలు

**పోలింగ్ తేది : 17-03-2007**

**ఓట్ల లెక్కింపు**

| | | |
|---|---|---|
| ప్రజా ప్రతినిధులకు | : | 17-03-2007 |
| స్థానిక సంస్థలకు | : | 21-03-2007 |
| పట్టభద్రులకు | : | 23-03-2007 |

పొత్తుల కోసం సీట్లను త్యాగం చేసిన వారు శాసనమండలి పునరుద్ధరణ కోసం కళ్లల్లో వత్తులు పెట్టుకొని ఎదురుచూశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తర్వాత వారి స్వప్నం సాకారమైంది. మంత్రివర్గ విస్తరణలో ప్రాతినిధ్యం కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్సీ బరిలో దిగారు. ఒకప్పుడు వృద్ధతరం, మేధావులకే పరిమితమైన శాసన మండలి ఇప్పుడు యువతరానికి కూడా వేదిక కాబోతున్నది.

తాము అధికారంలోకి వస్తే శాసన మండలిని రద్దు చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు చెప్తూనే తమ పార్టీ అభ్యర్థులను రంగంలోకి దింపారు. టికెట్లు దొరకని వారు, సామాజిక సేవల్లో ఉన్నవారు, విద్యాసంస్థల అధిపతులు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉన్నతాధికారులు మండలి ఎన్నికల బరిలో దిగారు. కొన్ని చోట్ల అభ్యర్థులు డబ్బులు ధారాళంగా ఖర్చు పెడ్తున్నారు. ఓటుకు ఐదు వందల నుండి ఐదువేల రూపాయల వరకూ ఇస్తున్నట్లు తెలుస్తోంది. మరికొందరు ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. మరికొన్ని చోట్ల వన భోజనాల పేరిట ఓటర్లను పిలిచి, విందులు, తాయిలాలు ఇస్తూ ఓటు అడుగుతున్నారు.

### రెండేళ్లకోసారి...

శాసనమండలిలో దాదాపు 90 మంది కొలువు తీరుతారు. వీరిలో ప్రతి రెండేళ్లకు 30 మంది చొప్పున పదవీ విరమణ చేస్తారు. శాసనమండలి పునరుద్ధరణ జరగడంతో మొదటి రెండేళ్లకు 30 మంది,నాలుగేళ్ల తర్వాత మరో 30 మంది పదవీ విరమణ చేస్తారు. ఆరేళ్ల తర్వాత మళ్లీ 30 మంది పదవీ విరమణ చేస్తారు. వీరిని డ్రా పద్ధతిలో ఎంపిక చేస్తారు. మొదటి, రెండు డ్రా పద్ధతిన ఎంపికయ్యే వారు పూర్తి కాలం శాసనమండలి సభ్యత్వాన్ని అనుభవించే అవకాశాన్ని కోల్పోతారు. రెండో విడత డ్రా తర్వాత మిగిలిన వారే ఆరేళ్లు ఉంటారు.

శాసనమండలిలో సభ్యత్వాన్ని పొందే 90 మందిలో రాష్ట్ర గవర్నర్ వివిధ రంగాలకు చెందిన 12 మంది సభ్యులను సభకు నామినేట్ చేస్తారు. సంగీతం, సాహిత్యం, సామాజిక, ఆర్థిక, నాటక, సినిమా, కళా రంగాలకు చెందిన వారిని గవర్నర్ నామినేట్ చేయవచ్చు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగి సభ్యులు ప్రమాణ స్వీకారం చేసేనాటికి గవర్నర్ వీరిని నామినేట్ చేస్తారు.


ఇక ప్రజాప్రతినిధుల కోటాలో 31 మందిని ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. మరో 31 మందిని స్థానిక సంస్థల ప్రతినిధులు ఎన్నుకుంటారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కార్పొ రేటర్లు, కౌన్సిలర్లు వీరిని ఎన్నుకుంటారు. గత కౌన్సిల్ యాక్ట్‌లో సర్పంచులకు కూడా ఓటు హక్కు ఉండేది. ఇప్పుడు కౌన్సిల్ యాక్టు 2006 సెక్షన్ నాలుగు ప్రకారం సర్పంచులకు ఓటు హక్కు లేదు. దీనిని సవాల్ చేస్తూ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు బాబూ రాజేంద్ర ప్రసాద్, హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు దీనిని కొట్టివేయడంతో ఎమ్మెల్సీ అభ్యర్థులకు సర్పంచులు ఓటు వేసే అర్హతను కోల్పోయారు.

ఇక పట్టభద్రుల నియోజక వర్గంలో ఎనిమిది మంది అభ్యర్థులను గ్రాడ్యుయేటు ఓటర్లు ఎన్నుకుంటారు. అలాగే మరో ఎనిమిది మంది ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఉపాధ్యాయులు ఎన్నుకుంటారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత సభ కొలువు తీరిన తర్వాత సభ్యులందరూ కలిసి శాసనమండలికి ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. ఆయనే సభకు బాధ్యత వహిస్తారు. ఎన్నిక సమయంలో సభ్యులపై వచ్చిన ఆరోపణలను ఛైర్మన్ విచారిస్తారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సభకు వచ్చి సమాధానమివ్వాల్సి ఉంటుంది.

మొట్టమొదటగా కౌన్సిల్ 1958లో ఏర్పాటైనప్పుడు దీనికిఛైర్మన్‌గా మాడపాటి హనుమంతరావు వ్యవహరించి సభకు నిండుదనాన్ని తెచ్చిపెట్టారు. చివరి శాసనమండలికి ముఖషీర్‌షా ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఇక్కడ అంకెల గారడీ కూడా ఉంది. 1958లో శాసన మండలి ఏర్పాటైంది. ఈ అంకెల్లో రెండు అంకెలు తారుమారై 1985వ సంవత్సరంలో శాసన మండలి రద్దయ్యింది.

కొరవ 6వ పేజీలో



కొత్తగా కొలువు తీరనున్న శాసనమండలి భవనమిదే

## నామ్‌కే వాస్తే సభ

శాసన సభలో ప్రతిపాదించే ప్రతి బిల్లు, పద్దులను విధిగా శాసన మండలికి కూడా పంపాలి. ఈ బిల్లులపై వివరంగా చర్చించే అధికారం మాత్రమే శాసన మండలికి ఉంటుంది. దానిపై సూచనలు, సలహాలు కూడా ఇవ్వవచ్చు. ఆ సూచనలను పాటించాలని శాసన సభకు నియమమేదీ లేదు. బిల్లుల ఆమోదం పూర్తిగా శాసనసభ ఇష్టమే తప్ప, శాసన మండలికి ప్రమేయం ఉండదు. శాసన మండలికి పంపే బిల్లులను ఒక నెల రోజుల వ్యవధిలోపలే ఆమోదించాలి. నెల దాటిన తర్వాత శాసనమండలితో ప్రమేయం లేకుండానే శాసన సభ దానిపై తన నిర్ణయం తాను తీసుకోవచ్చు. ద్రవ్య బిల్లులైతే ఈ గడువు 14 రోజులు మాత్రమే. ఏ విషయంపైన అయినా చర్చించడం తప్ప, శాసనమండలి చేయగలిగింది ఏదీ లేదు.


శ్రీసాయి డయాబిటిస్ సెంటర్
SRMT ఆఫీసు ఎదురుగా, సాయిబాబా మందిరం వీధి, నెల్లూరు.
10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



డా॥ సి.మల్లికార్జున్,
M.B.B.S., MDRC. (Chennai)
షుగర్ వ్యాధి నిపుణులు

గత తొమ్మిది సంవత్సరాలుగా నెల్లూరులో చక్కెర వ్యాధికి చక్కనైన వైద్యం అందిస్తూ, అందరికీ అందుబాటులో వున్న డా॥ సి.మల్లికార్జున్ గారి శ్రీసాయి డయాబిటిస్ సెంటర్ 15.3.2007తేది 10వ వార్షికోత్సవం సందర్భంగా వారికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

దుగ్గిశెట్టి ఉమామహేశ్వరరావు
చీమకుర్తి కేశవులు శెట్టి

# ఓట్లు ఎలా వేయాలి?

పట్టభద్రులు, ఉపాధ్యాయుల స్థానాలకు సంబంధించి శాసన మండలికి జరుగుతున్న ఎన్నికలలో ఓటు వేయడం, ఆ తర్వాత వాటిని లెక్కించడం కూడా సాధారణ ఎన్నికలకు భిన్నంగా వుంటాయి. కొంత క్లిష్టంగా కూడా వుంటాయి. ఓటు వేసే వారికి, దాన్ని ఎట్లా వేయాలి అనే విషయంలో స్పష్టత లేకుంటే, అది చెల్లకుండా పోయే ప్రమాదం వుంది. అందువల్ల ప్రతి ఓటరు పోలింగ్ బూతుకు వెళ్లే ముందుగా ఓటు వేయవలసిన పద్ధతి గురించి పూర్తిగా తెలుసుకోవడం చాలా అవసరం. పోటీలో వున్న అభ్యర్థులు ఈ విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవలసి వుంటుంది.

ఏమాత్రం అజాగ్రత్త వహించినా తమకు దక్కిన ఓట్లను కూడా తాము వినియోగించుకోలేకపోయే ప్రమాదం వుంది.

ఎందరు అభ్యర్థులుంటే... అన్ని ఓట్లు వేయాలి. సాధారణ ఎన్నికలలో ఒకటికి మించి అభ్యర్థుల గుర్తుల మీద ఓటు ముద్ర అద్దితే, ఆ ఓటు చెల్లకుండా పోతుంది. కానీ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నికలలో బ్యాలెట్ పత్రం మీద ఎందరు అభ్యర్థులు వుంటే అందరికీ ఓటు వేయాలి. అభ్యర్థులూ ఎవరు ఫస్ట్, ఎవరు నెక్స్ట్ అనే ప్రాధాన్యతను బట్టి, నెంబర్లు వేయడమే ఈ ఎన్నికలలో ఓటు వేయడం. బ్యాలెట్ పత్రం మీద గుర్తులుండవు. పేర్లు మాత్రం వుంటాయి. వాటి ప్రక్క ఖాళీ గడిలో మనకు తోచిన నంబరు వేయాలి.

## మన పెన్ను వాడకూడదు.

బ్యాలెట్ పేపరు మీద నంబర్లు వేయడానికి పోలింగ్ అధికారి ఇచ్చే వైలెట్ రంగు స్కెచ్ పెన్ మాత్రమే వాడాలి. మన జేబులోని పెన్ను వాడితే, ఓటు చెల్లకుండా పోతుంది.

## నంబర్లు మాత్రమే వేయాలి

మనం ఎంచుకున్న అభ్యర్థికి, అతడి పేరు ప్రక్కన వుండే ఖాళీ గదిలో, మనం ఇచ్చే ప్రాధాన్యత ప్రకారం 1, 2, 3, 4, 5, 6.... ఇట్లా నంబర్లు మాత్రమే వ్రాయాలి. ఒకటి, రెండు, మూడు అని అక్షరాలలో వ్రాయకూడదు. నంబర్ల ప్రక్కన ఫుల్‌స్టాప్ కానీ, కొటేషన్ మార్కులు కానీ, ఇతరత్రా దిద్దులు, కొట్టివేతలు కానీ వుండకూడదు. కేవలం నంబరు మాత్రం వ్రాయాలి. అంటే ఇంటూ మార్కు లేదా టిక్ మార్కు వంటివి కూడా పెట్టకూడదు. నంబర్లు తప్ప మరే వ్రాత వ్రాసినా, ఆ ఓటు చెల్లదు.

### ఇలా వేస్తే ఓటు చెల్లదు

1. 1 నెంబరు వ్రాయకపోయినా.
2. ఒకరి కంటే ఎక్కువ మంది అభ్యర్థులకు 1 నెంబరు వేసినా.
3. 1 నంబరు అభ్యర్థి పేరు మీద కానీ, లైన్ల మీద కానీ వ్రాసినా.
4. ఒకే అభ్యర్థికి 1తో పాటుగా 2, 3, వంటి నెంబర్లు వ్రాసినా.
5. 1, 2, 3, 4, అని నెంబర్లలో కాక, ఒకటి, రెండు, మూడు, నాలుగు అని అక్షరాలలో వ్రాసినా.
6. పోలింగ్ అధికారి ఇచ్చిన వైలెట్ రంగు పెన్ను కాకుండా మరే పెన్ను, పెన్సిల్ వాడినా.
7. ఇంటూ మార్కు లేదా టిక్ గుర్తు పెట్టినా, నెంబర్ల ప్రక్కన ఫుల్‌స్టాప్, కామా, కొటేషన్ గుర్తులు వ్రాసినా
8. ఖాళీ బ్యాలెట్ పత్రం ఇచ్చినా.

## ఏ నంబరూ తప్పకూడదు

బ్యాలెట్ పేపరు మీద ఎందరు అభ్యర్థులున్నా, మనకు నచ్చిన వారికి మాత్రమే నంబర్లు వేసి, తతిమావి వదిలి పెట్టవచ్చు. అయితే, ఎట్టి పరిస్థితుల్లోను 1 నంబరు మాత్రం తప్పనిసరిగా వ్రాయాలి. అంటే, మొత్తం అభ్యర్థులలో మన మొదటి ప్రాధాన్యత ఏది అన్నది స్పష్టంగా చెప్పాలన్న మాట. ఆ తర్వాత నెంబర్లు వ్రాయడం, వేయక పోవడం మన ఇష్టం. అదనంగా కూడా అభ్యర్థులకు రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ ప్రాధాన్యత ఓటు వేయదలిస్తే, ఆయా అభ్యర్థుల ప్రక్కనుండే ఖాళీ గడిలో వాటిని స్పష్టంగా వ్రాయాలి. ఏ నంబరూ తప్పించకూడదు. అంటే నలుగురు అభ్యర్థులకు ఓటు వేయదలిస్తే 1, 2, 3, 4 నెంబర్లు వారి పేరు ప్రక్కన వ్రాయాలి. వాటిలో 2 తప్పించి, 3, 4, వ్రాస్తే రెండవ కౌంటింగులో ఆ ఓటు తీసి ప్రక్కన పెట్టేస్తారు. అయితే, ఏ నంబరు వ్రాసినా వ్రాయకపోయినా 1 నెంబరు వేయడం మాత్రం తప్పనిసరి అని మరవకూడదు.

## ఖాళీ గడిలోనే వ్రాయాలి.

ఓటు కోసం వేసే నంబర్లు అభ్యర్థి పేరు ప్రక్కన వుండే ఖాళీ గడిలో మాత్రమే వ్రాయాలి. పేరు మీద వ్రాసినా, లైన్ల మీద వ్రాసినా ఆ ఓటు చెల్లదు.

## MODEL BALLET PAPER (బ్యాలెట్ నమూనా పత్రం)

ELECTIONS TO THE ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL

| Sl. No. | అభ్యర్థి పేరు Name of the Candidate | Mark Order of Preference |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| 18 | కొల్లా వెంకట రావు Kolla Venkata Rao | 1 |
| | | |
| | | |
| | | |

ఈ విధంగా ఓటు వేయాలి

## IN VALID BALLET PAPERS - EXAMPLES

ఇలా ఓటు వేయకండి

| Sl. No. | అభ్యర్థి పేరు Name of the Candidate | Mark Order of Preference |
|---|---|---|
| 1 | మహ్మదా హాఫీజ్ Mohammad Hafiz | Two |
| 2 | నర్సింగ్ యాదవ్ Narsing Yadav | One |
| 3 | రఘుపతిరావు Raghupathi Rao | Three |


| Sl. No. | అభ్యర్థి పేరు Name of the Candidate | Mark Order of Preference |
|---|---|---|
| 1 | మహ్మదా హాఫీజ్ Mohammad Hafiz | × |
| 2 | నర్సింగ్ యాదవ్ Narsing Yadav | |
| 3 | రఘుపతిరావు Raghupathi Rao | |

| Sl. No. | అభ్యర్థి పేరు Name of the Candidate | Mark Order of Preference |
|---|---|---|
| 1 | మహ్మదా హాఫీజ్ Mohammad Hafiz | |
| 2 | నర్సింగ్ యాదవ్ Narsing Yadav | 1 |
| 3 | రఘుపతిరావు Raghupathi Rao | రఘుపతి |

| Sl. No. | అభ్యర్థి పేరు Name of the Candidate | Mark Order of Preference |
|---|---|---|
| 1 | మహ్మదా హాఫీజ్ Mohammad Hafiz | |
| 2 | నర్సింగ్ యాదవ్ Narsing Yadav | ✓ |
| 3 | రఘుపతిరావు Raghupathi Rao | |



తృతీయ వార్షికోత్సవ
కృతజ్ఞతాభివందనములు
మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా సంస్థ ఉన్నతికి సహకరించి, వెన్నంటి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున మా సంస్థ తృతీయ వార్షికోత్సవ శుభవేళ కృతజ్ఞతాభివందనములు తెల్పియజేస్తూ...
3rd ANNIVERSARY
అతి త్వరలో...
మేమందిస్తున్న మరో మెగా వెంచర్...
DTCP LAYOUT
నెల్లూరు వి.ఆర్.సి. సెంటర్ నుండి 3 కి.మీ. దగ్గరలో...
SLS శ్రీలక్ష్మి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్
Promoters & Builders
H.O. : Ali Cine Artiste Residence, Sri Nagar Colony, Hyderabad.
B.O. : 1st Floor, Hotel Abhiram, Achari St., Nellore.
Ph : 6526777, 6532777. Cell : 9849053994
Website : www.slsprojects.net

పూర్తిగా దంతములులేని వారికి సైతం ఫిక్స్‌డ్ పళ్లు
పూర్తిగా దంతములు లేనివారికి ఫిక్స్‌డ్ దంతములను అమర్చే అత్యాధునిక డెంటల్ ఇంప్లాంటేషన్‌ను ఇప్పుడు నెల్లూరులోనే అనుభవజ్ఞులైన ప్రఖ్యాత దంత వైద్య నిపుణులు డాక్టర్ నారాయణరెడ్డి నిర్వహించుచున్నారు.
అమెరికా తదితర పాశ్చాత్య దేశాలలో నిర్వహించే ఈ పద్ధతి నెల్లూరులో డా॥ నారాయణరెడ్డి హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో అమర్చుకొనే సౌకర్యం కలదు.



- సిరామిక్ లేబొరేటరి గల ఏకైక దంత వైద్యశాల.
- ఎత్తుపళ్లు, వంకరపళ్లు సరిచేయు చికిత్స,
- రూట్‌కెనాల్ చికిత్స,
- కదులుతున్న దంతములను శస్త్ర చికిత్స ద్వారా గట్టి పరుచుట.
-: సంప్రదించండి :-
DNR
డా॥ డి.నారాయణరెడ్డి, MDS.,
డెంటల్ ప్రోస్థటిక్ ఇంప్లాంట్ స్పెషలిస్ట్
DNR అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్
వెంకటరమణహోటల్ ప్రక్కవీధి, మానసా ప్లాజా, పొగతోట, నెల్లూరు. ఫోన్: 2301346

# పదవుల కోసం కాదు, ప్రజా సంక్షేమం కోసం ఈ పోటీ!

## నా గురించి...

- స్కూల్ చదువు: నెల్లూరు రంగనాయకులపేటలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్
- ఇంటర్మీడియట్: కెవిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెల్లూరు
- డిగ్రీ : వివిఆర్ కాలేజీలో బీకామ్
- అప్పై చదువు: విఆర్ లా కాలేజీలో లా పట్టభద్రత
- ప్రస్తుతం చేస్తున్న పని : 1982 నుంచి న్యాయవాదిగా ప్రాక్టీసు
- ఇప్పుడున్న హోదా: రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యత్వం
- నా నైజం: కష్టపడి పనిచేయడం, ఇతరులకు వీలైనంత సహాయ పడడం, ఎవరినీ నొప్పించక పోవడం
- నా జీవిత సిద్ధాంతం : నమ్మకాన్ని నిలబెట్టుకోవడం
- నేను సంపాదించిన ఆస్తి : అన్ని స్థాయిలలో లెక్కలేనంత మంది స్నేహితులు
- నేను సాధించిన ఘనత : న్యాయవాదిగా మంచి పేరు తెచ్చుకోవడం



**బ్యాలెట్ పేపరు వరుస సంఖ్య 2**

**శ్రీ దేశాయిశెట్టి హనుమంతరావు**
న్యాయవాది
ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి.
0861-2331060, 9849286265.

### న్యాయవాదిగా హోదాలు

సహాయ ప్రభుత్వ న్యాయవాది - నెల్లూరు (1990-94), ప్రభుత్వ న్యాయవాది - నెల్లూరు (1995-98). ప్రస్తుతం స్టాండింగ్ కౌన్సిల్; యూనియన్ బ్యాంక్, యునైటెడ్ బ్యాంకు, భారత్ ఓవర్ సీస్ బ్యాంకు, భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బి.యస్.యన్.ఎల్), ఇండియన్ రైల్వేస్, టొబాకో బోర్డు, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, మినరల్స్ అండ్ మెటల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్, ముఖ్య ప్రయివేటు సంస్థలు, మార్గదర్శి చిట్ ఫండ్, జనచైతన్య హౌసింగ్ లిమిటెడ్, స్వర్ణ టోల్‌గేట్ లిమిటెడ్, నెల్లూరులో అనేక ప్రముఖ వాణిజ్య సంస్థలకు న్యాయవాదిగా పనిచేశాను.

### న్యాయవాద సంస్థలలో విజయాలు

- 1990-2000, నెల్లూరు న్యాయవాద సంఘ కార్యదర్శిగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఎన్నికలలో విజయం.
- 2006 ఏప్రిల్‌లో రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో జరిగిన ఎన్నికలలో బార్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నిక - కాలపరిమితి ఐదు సంవత్సరాలు - 2006 జులై నుంచి పనిచేస్తున్నాను.
- బార్ కౌన్సిల్‌లో ఇతర హోదాలు: క్రమశిక్షణా సంఘం సభ్యుడు; బార్ కౌన్సిల్ ట్రస్ట్ సభ్యుడు.

### ప్రభుత్వమే చదువులు చెప్పాలి

రోజు రోజుకూ ఉన్నత విద్య ఖరీదై పోతున్నది. పేద, మధ్యతరగతి ప్రజలు భరించలేని స్థాయికి ఎదిగి పోతున్నది. లక్షలు కుమ్మరిస్తే తప్ప మన పిల్లలకు పై చదువులు చెప్పించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆధునిక సమాజంలో బ్రతకాలంటే చదువు కావాలి. ఎవరు ఎంచుకున్న రంగంలో వారు ఎంత ఉన్నత విద్య అభ్యసిస్తే అంత మంచి ఉపాధి అవకాశాలు వస్తున్నాయి. ఏ కారణం చేతనైనా చదువుకోవడం వీలు కాకపోతే ఆ యువతీ యువకులు తతిమా వారికంటే తక్కువ జీవన ప్రమాణాలతో జీవించవలసి వస్తున్నది. అందువల్ల చదువుకోవాలని కోరుకునే ప్రతి ఒక్కరికీ, వారి ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా చదువు చెప్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. కానీ దురదృష్టవశాత్తు ఉన్నత విద్య పేద, మధ్య తరగతి ప్రజానీకానికి అందని ద్రాక్షగా మారుతున్నది. శాసనమండలి సభ్యుడిగా నన్ను ఎన్నుకొంటే ఈ లోపాన్ని

### నేనిచ్చే హామీలివీ...

- ప్రభుత్వ కాలేజీలలో పేద, మధ్య తరగతి విద్యార్థులందరికీ ఉచితంగా ఉన్నత విద్య
- అందుకోసం ప్రభుత్వ విద్యా సంస్థలకు అధిక నిధుల కేటాయింపు ద్వారా వాటిని పరిపుష్టం చేయించడం
- ఉపాధ్యాయ బదలీలలో ప్రభుత్వ జోక్యం లేకుండా నూతన సర్వీసు వ్యవస్థ స్థాపనకు కృషి
- ఉపాధ్యాయ వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి
- విద్యార్హత కల్గిన ప్రతి పౌరుడూ ప్రభుత్వ వ్యవస్థలో ఉపాధి పొందే వీలు కల్పించడం కోసం ఉద్యమం
- అసంఘటిత రంగ కార్మికుల హక్కుల పరిరక్షణకు చట్టాలు తయారు చేయించడం
- నిరుద్యోగ సమస్య పారద్రోలడానికి నా వంతు ప్రయత్నం
- న్యాయవాదుల సంక్షేమానికి నిర్మాణాత్మకమైన కృషి

సవరించేందుకు కృషి చేస్తాను. డొనేషన్లు, క్యాపిటల్ ఫీజులు లేకుండా ఇంజినీరింగ్, మెడికల్, ఎంబిఎ, ఇతరత్రా టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ కోర్సులు ప్రభుత్వ కళాశాలల ద్వారా అందరికీ అందుబాటులోకి వచ్చే రీతిలో నూతన విద్యా వ్యవస్థ స్థాపనకు శాసనమండలి ద్వారా నా వంతు కృషి చేస్తాను. బడ్జెట్‌లో విద్యకు అధిక నిధుల కేటాయింపుకు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి ఈ లక్ష్యం సాధిస్తాను.

### పదవుల కోసం కాదు ప్రజా సంక్షేమం కోసం ఈ పోటీ!

మేధావుల సభకు ఓటర్లు కూడా మేధావులే. దానికి ఎంపికయ్యే ప్రతినిధులు సైతం మేధావులుగా వుండడం సమంజసం. మేధావి అంటే పేరు ప్రక్కన డిగ్రీలు తగిలించుకొనే వారు కారు. వర్తమాన సామాజిక పరిణామాలపై సరైన రీతిలో స్పందించి, జరుగుతున్న సంఘటనలు విశ్లేషించి, సాధారణ ప్రజలకు వాస్తవాలు వివరించి చెప్పగల వాడే మేధావి క్రింద లెక్క. ప్రభుత్వం చేసే చట్టాలను అధ్యయనం చేసి, లోటుపాట్లు క్షుణ్ణంగా పరిశీలించి, లాభనష్టాలను సమీక్షించగల వాడే మేధావి క్రింద లెక్క. ప్రజా సంక్షేమానికి, సమాజ అభివృద్ధికి నిర్మాణాత్మక కృషి చేయడానికి ఇష్టపడే వాడే మేధావిగా గుర్తింపు పొందడానికి అర్హుడు. ఆ కోవకు చెందిన వ్యక్తి - దేశాయిశెట్టి హనుమంతరావు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల శాసన మండలి నియోజక వర్గం పట్టభద్రుల స్థానంలో తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న డి.హనుమంతరావు (బ్యాలెట్ పత్రంలో వరుస నంబరు 2) మేధావి వర్గానికి వన్నె తెచ్చే వ్యక్తి. తన మేధో సంపత్తితో ప్రజలకు సేవ చేయగలవాడు. అన్ని వర్గాల వృత్తుల ప్రజలకు, కార్మిక కర్షకులకు ప్రతినిధిగా శాసనమండలిలో రాణించగల నాయకుడు. ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన కల్గిన ప్రజా ప్రతినిధి. ఆ సమస్యలకు తగిన పరిష్కారాలు అన్వేషించగల మేధావి. అందువల్లే బ్యాలెట్ పత్రంలోని 2 వరుస నంబరు మీద "1" ప్రాధాన్యత ఓటు వేసి ఆయన్ను గెలిపించవలసిందిగా కోరుతున్నాము. సామాన్య ప్రజలకు, విద్యావంతులకు, పేద, మధ్యతరగతి యువతీ యువకులకు నమ్మకమైన ప్రతినిధిగా, వారి అవసరాలకు ఎప్పుడు పిలిస్తే అప్పుడు పలికే సేవకుడిగా వుంటాడని హామీ ఇస్తున్నాము.

**ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ పరిధిలోని న్యాయవాదుల మిత్రబృందం.**

# శాసన మండలిని రద్దు చేయించింది రామోజీరావేనా?

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద సునామీనే సృష్టించింది. 1982లో ఎన్టీ రామారావు అధ్యక్షతన ఏర్పడిన తెలుగుదేశం పార్టీ కొద్ది నెలల్లోనే తిరుగులేని మెజారిటీతో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టింది. నిజానికి అదొక రాజకీయ ఉప్పెన. ఆ ఉప్పెన ధాటికి రాష్ట్ర రాజకీయాలు అతలాకుతలమయ్యాయి. అప్పటి వరకు రాష్ట్రాన్ని



అప్రతిహతంగా ఏలిన కాంగ్రెస్ పార్టీని తెలుగుదేశం మట్టికరిపించింది. కోస్తా, రాయలసీమ ప్రాంతాలు ఎన్టీఆర్‌కు నీరాజనాలు పలికాయి. తెలంగాణలో మాత్రమే కాంగ్రెస్ పరువు కాస్తో, కూస్తో మిగిలింది. శాసనసభలో తెలుగుదేశం మెజారిటీలో ఉంది. కానీ, శాసనమండలిలో మాత్రం కాంగ్రెస్ పార్టీకే మెజారిటీ. ఆ రోజుల్లో శాసన మండలిలో కాంగ్రెస్ హీరో కొణిజేటి రోశయ్య. నిజానికి 1958లో శాసన మండలి ఏర్పాటు అయిన నాటి నుంచి 1985 జూన్‌లో అది రద్దయ్యేంతవరకు మండలిలో కాంగ్రెస్‌పార్టీ మెజారిటీ కొనసాగింది.

తెలుగుదేశంపార్టీ కొత్తగా ఏర్పడింది. ప్రభుత్వం నడపడం కూడా ఆ పార్టీకి కొత్తే. నాదెండ్ల భాస్కర రావు, నెల్లూరు జిల్లాకు చెందిన దివంగతనేత నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి వంటి ఒకరిద్దరు అనుభవజ్ఞులు మినహా అంతా కొత్తవారే. సుదీర్ఘకాలం సినిమా రంగంలో ఎదురులేని మనిషిగా వెలిగిన ఎన్టీ రామారావుకు కూడా రాజకీయాలు కొత్త. ముఖ్యమంత్రి పదవీ కొత్తే. ఇలాంటి పరిస్థితుల్లో తెలుగుదేశం సర్కారు బాలారిష్టాలు అనేకం ఎదుర్కొన్నది. దివంగత కాంగ్రెస్‌నేత టి. అంజయ్య మాటల్లో చెప్పాలంటే "తెలుగుదేశం... ఇంకా పళ్ళే రాని పార్టీ".

కొన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ, తనకున్న మెజారిటీతో శాసన సభలో మాత్రం తెలుగుదేశం ప్రభుత్వం నెట్టుకొచ్చేది. కానీ, శాసనమండలిలో కాంగ్రెస్ మెజారిటీ కారణంగా ఇక్కట్లు తప్పలేదు. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న అనేక వివాదాస్పద నిర్ణయాల్ని కౌన్సిల్‌లో సభ్యులంతా గట్టిగా నిలదీసేవాళ్ళు. కాంగ్రెస్‌పార్టీ సభ్యులేకాక, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులు పార్టీ విభేదాలు మరచి అంశాలవారీగా, మంచిచెడ్డల ప్రాతిపదికగా విషయాలను చర్చించేవాళ్ళు. దాంతో తెలుగుదేశం ప్రభుత్వం చాలా ఇబ్బందిపడేది.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 58 నుంచి 55 ఏళ్లకు తగ్గించడం వంటి అనేక వివాదాస్పద నిర్ణయాలకు కౌన్సిల్‌లో తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యింది. అనేక బిల్లులపై సమగ్రంగా చర్చలుసాగేవి. దాంతో అసలీ కౌన్సిల్‌ను వదిలించు కోవాలన్న ఆలోచన తెలుగు దేశం పార్టీలో పుట్టుకొచ్చింది.

ఆతర్వాత దశలో తెలుగుదేశం ఆవిర్భావం వెనుక కీలకపాత్ర పోషించింది ఈనాడు. తెలుగు దేశం పార్టీకి పొలిటికల్ "వ్యాన్ గార్డ్"లా పని చేసింది ఈనాడు పత్రిక. తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వచ్చాక కూడా తెలుగు దేశం ప్రభుత్వం కష్టాలపాలు కాకుండా ఈనాడు కాపాడుతూ వచ్చింది. ఈనాడు అధినేత రామోజీరావుకు స్పష్టమైన రాజకీయ అభిప్రాయాలున్నాయి. అందుకు అనుగుణంగా ఆయన తన పత్రికను నడుపుతూ వచ్చారు. ఈ దశలో శాసనమండలికి సంబంధించిన ఒక వార్తకు ఈనాడు పత్రికలో పెట్టిన శీర్షిక వివాదాస్పదం అయ్యింది. తమను కించపరిచే విధంగా శీర్షిక పెట్టారంటూ మండలి సభ్యులు నిరసన తెలిపారు. నెల్లూరు జిల్లా నుంచి పట్టభద్రుల నియోజకవర్గం తరపున ఎన్నికైన సీనియర్ బిజెపి నాయకుడు వై.సి. రంగారెడ్డి ఈనాడు పత్రికపై "ప్రివిలైజ్ మోషన్"కు నోటీసు ఇచ్చారు. ఆ రోజుల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముకాషిర్‌షా మండలి ఛైర్మన్‌గా ఉండేవారు. మరో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ ఎ.చక్రపాణి డిప్యూటీ ఛైర్మన్‌గా ఉండేవారు. శాసనమండలి ప్రివిలైజెస్ కమిటీకి కూడా చక్రపాణి ఛైర్మన్‌గా ఉండేవారు. ఈ కమిటీలో ఈనాడు శీర్షికపై చర్చ జరిగింది. కమిటీ సభ్యులంతా ఏకగ్రీవంగా సభకు తమ నివేదిక సమర్పించారు. మండలి సభ్యుల గౌరవానికి భంగకరంగా వార్తలు ప్రచురించినందుకు ఆ పత్రిక చీఫ్ ఎడిటర్ రామోజీరావును సభకు పిలిపించాలని నిర్ణయించారు.

> **౨౨ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత శాసనమండలి మళ్లీ ఏర్పాటవుతుంది. ౧౯౮౫లో మండలి రద్దుకు దారి తీసిన పరిస్థితులు ఇప్పుడొకసారి గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది.**

రామోజీరావును సభకు తీసుకురావలసిందిగా ఆనాటి హైదరాబాద్ పోలీసు కమిషనర్ కె. విజయ రామారావును శాసనమండలి ఛైర్మన్ ముకాషిర్‌షా ఆదేశించారు. కానీ,అరెస్టు వారెంటుతో రావలసిందిగా రామోజీరావు కోరారు. విజయరామారావు అరెస్టు వారెంటు తీసుకుని సోమాజీగూడలోని ఈనాడు కార్యాలయానికి వచ్చారు. ఆయన్ను సాదరంగా లోనికి ఆహ్వానించారు రామోజీరావు. సుప్రీంకోర్టు నుంచి తెచ్చుకున్న ముందస్తు బెయిలు ఆదేశాల్ని రామోజీరావు విజయరామారావుకు చూపారు.

దాంతో చట్టసభల అధికారాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకున్నదని శాసనమండలి సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు. ఆ విషయంపై చర్చ జరిగాక శాసనమండలి సమావేశాలు ముగిశాయి. ఇక మళ్లీ మండలి సమావేశాలు జరిగేలోగా ఏకంగా మండలినే రద్దు చేయించింది తెలుగుదేశం ప్రభుత్వం.

శాసనమండలి రద్దును కోరుతూ 1985 ఏప్రిల్‌లో తెలుగుదేశం ప్రభుత్వం శాసన సభలో తీర్మానంచేసి పార్లమెంటుకు పంపించింది. అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్న రాజీవ్‌గాంధీ అందుకు అంగీకరించి మే నెలలో పార్లమెంటులో తీర్మానం చేయించారు. అంతే! 1985 జూన్‌నుంచి మండలి రద్దయిపోయింది.

రామోజీరావు శాసనమండలి శిక్ష అమలు కాకుండానే కథ ముగిసింది. ఈ పరిణా మాలన్నీ పరిశీలిస్తే మండలి రద్దుకు అసలు కారకులు ఎవ్వరో ఊహించడం పెద్ద కష్టంకాదు.


MODERN EYE HOSPITAL A MISSION FOR VISION

## మాడరన్ "ఐ" హాస్పిటల్ & రిసెర్చ్ సెంటర్

వెంకటరమణ హోటల్ ప్రక్కవీధి, పొగతోట, నెల్లూరు. ఫోన్: 0861-2324868, 2306015

శ్రీలత మాడరన్ "ఐ" హాస్పిటల్ & రిసెర్చ్ సెంటర్, మునిసిపల్ ఆఫీస్ ప్రక్కన, చిత్తూరు. ఫోన్: 08572-222121

**అత్యుత్తమ సేవలందించే ఏకైక సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యశాల**

"రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు వారిపై ఆధారపడ్డవారు, ఉపాధ్యాయులు, రిటైర్డు ఉద్యోగులు మరియు వారిపై ఆధారపడ్డవారు. స్థానిక సంస్థల ఉద్యోగుల కొరకు ప్రభుత్వంచే గుర్తింపబడ్డ సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యశాల.

కంటి శుక్లాలకు Cold Phaco Surgery డా॥ ఓ.గోపాలకృష్ణ గారి పర్యవేక్షణలో MS., FACS., (USA)

దయాబెటిక్ రెటినోపతి మరియు ఇతర రెటీనా వ్యాధులకు రెటీనా విభాగం డా॥ భారతి గారి పర్యవేక్షణలో D.O (Madurai),FAMS(CBE), FPMS (USA)




లేజర్ చికిత్సకు ముందు కంటి పొర (రెటీనా)



లేజర్ చికిత్సకు తరువాత కంటి పొర (రెటీనా)



- ❖ గ్లాకోమా - నీటికాసుల జబ్బుకు ప్రత్యేక ఫీల్డ్ అనలైజర్ పరీక్ష మరియు YAG లేజర్ చికిత్స.
- ❖ దృష్టిలోపాలకు కాంటాక్ట్ లెన్సులు మరియు లాసిక్ లేజర్ చికిత్స.
- ❖ మెల్ల కన్ను నిర్ధారణ మరియు చికిత్స... డా॥ పి.యల్.రావు గారి పర్యవేక్షణలో. MS., FPSM (Madurai)
- ❖ కంటి రెప్పలు DCT, DCR.... ఏ కంటి వ్యాధికైనా అత్యుత్తమ చికిత్సా కేంద్రం.

మాడరన్ 'ఐ' హాస్పిటల్ & రిసెర్చ్ సెంటర్.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.

A.P.TRANSCO, BSNL, FCI ఉద్యోగస్తులకు అర్హులైన ఉద్యోగస్తులకు మరియు వారి మీద ఆధారపడ్డ వారికి క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సౌకర్యం కలదు.

TTK, HERITAGE, MEDSAVE, FAMILY HEALTH PLAN, GOOD HEALTH PLAN, BAJAJ ALLIANZ, HEALTH INDIA కార్డు హోల్డర్స్‌కు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సౌకర్యం కలదు.



## పంచమ వర్ధంతి



జననం 07.09.1939

మరణం 07.03.2002

కీ.శే. మోపూరు పెంచలయ్య IRTS
Senior DCM (Rtd.)
S.C.Rly. Vijayawada.

భువి నుంచి దివి కేగిన మానవతామూర్తి, మా ఇంటి వెలుగు, మా దైవం **శ్రీ మోపూరు పెంచలయ్య** గారు మమ్ముల్ని విడి నేటికి ఐదు సంవత్సరాలు గడిచినా మా హృదయాలలో నిత్యం జీవిస్తుంటారు. దివి నుంచి వారందించే దీవెనలే మా అభివృద్ధికి సోపానాలు. వారి పవిత్ర ఆత్మకు చిరశాంతి కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము

కుటుంబ సభ్యులు

# ఆస్తుల కోసం కాదు, ఆశయాల సాధనకే ఈ పోటీ!

సాహసం నా ఊపిరి
సమరం నా మార్గం
సమాలోచన నా వ్యూహం
సంఘర్షణ నా కిష్టం

సాహసిస్తే కానిదేదీ లేదు భూలోకంలో. అందుకు సాహసించడానికి నేనెప్పుడూ సిద్ధం. ప్రజాహితం కోసం, సమస్యల సాధన కోసం, లక్ష్యం చేరుకోవడం కోసం, ఆశయాలు నేరవేర్చుకోవడం కోసం సాహసం తప్పని సరి. అది యువకులకే సాధ్యం. నెత్తురు మరిగే, శక్తులు నిండే యువకులదే ఈ రాజ్యం. చట్ట సభలలో ఎంత ఎక్కువ మంది యువకులుంటే అంత సక్రమంగా నడుస్తుంది ప్రజాస్వామ్యం. అందుకోసమే నేను రాజకీయాలలోకి వచ్చాను. ఇప్పుడు జరగనున్న శాసన మండలి ఎన్నికలలో పోటీ చేస్తున్నాను. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ద్వారా మీ ముందుకు వస్తున్నాను. రాజకీయాలు నా వృత్తి కాదు ప్రవృత్తి. ఆస్తులు సంపాదించుకోవడానికి పదవులు పొందదలచడం లేదు. ఆశయాలు సాధించడానికి దీన్నొక సాధనంగా వాడుకోదలుస్తున్నాను.

నాకంటూ సమాజం మీద, ప్రజాస్వామ్యం మీద, పరిపాలన మీద, చట్ట సభల మీద, ప్రజాసంక్షేమం మీద కొన్ని ఆలోచనలున్నాయి. భిన్నంగా ఆలోచించడానికి సాహసించే తత్వం నాది. అనుకున్న లక్ష్యం నెరవేరే వరకు విశ్రమించని గుణం నాది. గమ్యం చేరేలోగా ఎన్ని ఆటంకాలు ఎదురైనా, అవాంతరాలు తలెత్తినా వెరవని ధీరత్వం నాది. స్వాతిశయంతో నేనీ మాటలు చెప్పడం లేదు. ఓట్ల కోసం మాట్లాడడం లేదు.ఈ సమాజం యువకులది. వర్తమానం, భవిష్యత్తు కూడా యువతరానిదే. కానీ ఆ యువకులకు పాలనా నిర్ణయంలో భాగం లభించడం లేదు. విధాన రూపకల్పనలో ఆలోచనలు పంచుకునే అవకాశం చిక్కడం లేదు. అందుకోసమే నేను శాసన మండలికి పోటీ చేస్తున్నాను. శాసన మండలి వేదికగా, విద్యావంతులైన యువతరం ప్రతినిధిగా, మేధావి వర్గం వాణిగా యువకుల ఆశలు, ఆకాంక్షలు, ఆశయాలు, ఆలోచనలు లోకానికి వెల్లడించాలి; రాజకీయ వ్యవస్థలోని లోపాలు సవరించాలి. అందుకోసమే నాకొక అవకాశం ఇవ్వమని అర్థిస్తున్నాను. **రేపటి ఎన్నికల్లో బ్యాలెట్ పత్రం మీద నెం.26 ప్రక్కన 1 నెంబరు వ్రాయమని కోరుతున్నాను.** మీరు నాకిచ్చే ప్రతి ఓటుకు కూడా విలువ సంతరించి పెడతానని హామీ ఇస్తున్నాను. నాకు ఓటు ఇచ్చినందుకు ప్రతి ఓటరు గర్వంగా చెప్పుకునే పరిస్థితి కల్పిస్తానని మాట ఇస్తున్నాను. ఈ దేశ యువకుడిగా నేను పని చేస్తాను. ఈ దేశంలోని ప్రతి యువకుడి మదిలో చెలరేగే భావ సంఘర్షణను శాసన మండలిలో ప్రతిధ్వనింప చేస్తాను. ఏ దేశమెళ్లినా వీడు మావాడు అని సగర్వంగా ఉదహరించి చెప్పుకునే రీతిలో ప్రజా సేవకు నా జీవితం అంకితం చేస్తాను. ఇది నా హామీ కాదు. ప్రతిజ్ఞ ఇది మాట కాదు, శపథం. నన్ను నేను నిరూపించుకునే అవకాశం నాకివ్వమని మరీ మరీ కోరుతున్నాను.



డి.రామ్‌భూపాల్‌రెడ్డి
ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి

## నా మనసులోని ఆలోచనలివే...

1. ఆస్తులు సంపాదించేందుకు ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఆశయాలను సాధించేందుకు పోటీ చేస్తున్నాను.
2. బయోడీజెల్ పరిశ్రమను స్థాపించడంద్వారా వేల మందికి ఉపాధి కల్పించడం. ఈ ప్రాజెక్టు కొరకు జట్రోఫా విత్తనాలను పెద్ద ఎత్తున కొనడం ద్వారా పరోక్షంగా రైతాంగానికి మంచి చేయాలనేదే నా ఉద్దేశం. ఆ దిశలో సాగుతున్నా.
3. అర్హత గలిగిన గ్రాడ్యుయేట్ నిరుద్యోగులు ఉద్యోగాలను సాధించడంలో వివక్షకు గురి అవుతున్నారు. రాజకీయ పలుకుబడి లేక, లంచాలు ఇచ్చే స్థోమత లేక, న్యాయబద్ధంగా తమకు రావలసిన ఉద్యోగాలను అర్హత లేని వ్యక్తులు దోచుకుని వెళుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయులుగా వున్నారు. వీరి రక్షణకు గ్రాడ్యుయేట్ సంక్షేమ కమీషన్‌ను ఏర్పాటు చేస్తాను. మహిళా సమస్యలను తీర్చేందుకు మహిళా కమీషనులు ఏ విధంగా వున్నాయో, ఎస్.టి., ఎస్.సి. కమీషనులు ఏ విధంగా అమలు అవుతున్నాయో అదే విధంగా ఈ గ్రాడ్యుయేట్ సంక్షేమ కమీషన్‌ను కూడా పని చేసే విధంగా కృషి చేస్తాను.
4. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్యాషన్ టెక్నాలజీ సంస్థను తిరుపతిలో స్థాపించేందుకు కృషి చేస్తాను.
5. గ్రాడ్యుయేట్ ఆరోగ్య బీమా పథకాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వైద్య రంగంలో పెరిగిన వైద్య ఖర్చులను కొంచెం వరకైనా భరించగలిగే విధంగా ఈ పథకం అమలుకు కృషి చేస్తాను.
6. గ్రాడ్యుయేట్ కోఆపరేటివ్ బ్యాంకులను స్థాపించడం ద్వారా గ్రాడ్యుయేట్‌లకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తాను.
7. గ్రాడ్యుయేట్ కో ఆపరేటివ్ మహిళా బ్యాంకులను స్థాపించేందుకు కృషి చేస్తాను.
8. తిరుమల తిరుపతి దేవస్థానము ఆధ్వర్యములో తల్లిదండ్రులు లేని పిల్లల కోసం దేశవ్యాప్తంగా బాల మందిరాలు ఏర్పరచే విధంగా కృషి చేస్తాను. ఈ బాల మందిరాలను ఏర్పాటు చేయడం ద్వారా మన జాతి సంపద అయిన పిల్లలను కాపాడుకొందాం. బాలలే మన దేశ భవిష్యత్.
9. పార్లమెంటు నియోజకవర్గాలలో ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పడే దిశగా కృషి చేస్తాను.

## వ్యక్తిగతం

తిరుపతి గ్రామం ఏర్పడినప్పటి నుంచి అక్కడే స్థిరపడిన కుటుంబాలలో మా కుటుంబం ఒకటి. తాతముత్తాతలు వ్యవసాయం చేసినా, ఆ తర్వాతి తరం వున్నత చదువులు చదివింది. మా పూర్వీకులు నెల్లూరు జిల్లాలోని విరువూరు గ్రామానికి చెందినవారు. 18ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించిన రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్.ఎస్.యు.ఐ.లో చేరి విద్యార్థి నాయకునిగా పని చేశాను. బి.ఎ., బి.ఎల్., ఎం.సి.జె. చదివిన నేను మొట్టమొదటిసారిగా యువతరం సత్తా చూపాలనే ప్రత్యక్ష ఎన్నికల కదన రంగంలో దిగాను. ఆశీర్వదించండి.

**పోలింగ్ తేది 17.03.2007** | **బ్యాలెట్ పేపరు వరుస సంఖ్య 26**

# ఒక్క అక్షరంతో ఒక ప్రజా ఉద్యమం నిర్మిద్దాం, సహకరించండి!

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గంలో లోక్‌సత్తా బల పరచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న జి.మాల్యాద్రి (బ్యాలెట్ పత్రం వరుస నంబరు 23)కి ఒకే ఒక్క అక్షరంతో మీ ఆమోద ముద్ర వేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. **బ్యాలెట్ పత్రం మీద 23 వరుస నంబరులో వుండే మాల్యాద్రి పేరు ప్రక్కన వుండే ఖాళీ ప్రదేశంలో 1 అనే ఒకే ఒక్క అక్షరం వ్రాయండి చాలు.** ఆ ఒక్క అక్షరాన్ని ఒక పాసుపతాస్త్రంగా మలచి... రాజకీయం అంటే కాసులు కూడ బెట్టుకోవడం, రాజకీయం అంటే అధికార మదంతో పేట్రేగి పోవడం, రాజకీయం అంటే ప్రజలను దోచుక తినడం, రాజకీయం అంటే భోగభాగ్యాలతో తులతూగడం అనే దురభిప్రాయంతో వున్న ప్రస్తుత రాజకీయ వాదులందరికీ కోలుకోలేని చెంప దెబ్బ తిన్పించడానికి సిద్ధంగా వున్నాడు జి.మాల్యాద్రి.

శాసనమండలి ఎన్నికలలో తతిమా అభ్యర్థుల వలె పదవి కోసమో, ప్రాపకం కోసమో, పలుకుబడి కోసమో, ప్రాచుర్యం కోసమో ఈ ఎన్నికల బరిలో దిగడం లేదు. ప్రజా సమస్యల కోసం పోరాటం చేయడానికి, ప్రజాహితం కోసం వుద్యమించడానికి, ప్రజల మేలు కోసం జీవితాన్ని అంకితం చేయడానికి ఈ ఎన్నికలను ఒక అవకాశంగా వినియోగించడమే మాల్యాద్రి లక్ష్యం. ఓట్ల కోసం చెప్తున్న ఉత్తుత్తి మాటలు




మాల్యాద్రి గారికి మద్దతు తెలుపుతున్న లోక్‌సత్తా నెల్లూరు జిల్లా శాఖ, ఇతర సంఘాల నాయకులు

కావివి. గత ముప్పయి సంవత్సరాలుగా మాల్యాద్రి చేస్తున్న కార్యక్రమం అది మాత్రమే. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిర్ణయాల పైన, నిరంకుశ పాలన పైన మాల్యాద్రి నడిపిన వుద్య మాలు ఎన్నో... ఎన్నెన్నో..! ఆ పోరాట పంథాకు మరింత పదును పెట్టడం కోసమే ఈనాడు శాసన మండలి అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏ అర్ధరాత్రి పిలిచినా పలకడమే కాక, ఉన్నపలానా లేచి వచ్చి అండగా నిలిచే తత్వం వున్నవాడు కావడం వల్లనే; ఉన్నత చదువులు ఎన్నో చదివిన విద్యావేత్తగా, మచ్చలేని వ్యక్తిత్వం కల్గిన నేతగా, నిరాడంబర జీవనం గడిపే ఆదర్శప్రాయుడిగా మాల్యాద్రికి వున్న గత చరిత్ర ఆధారంగా మాత్రమే ఈనాడు ఆయనకు ఓటు వేయమని అడుగుతున్నాము. తను నమ్మిన సిద్ధాంతాల కోసం, తను నిర్ణయించుకున్న లక్ష్యాల కోసం తన జీవితాన్నే అర్పించడానికి సిద్ధంగా వున్నవాడు కావడం వల్లనే ఆయనకు సహకరించమని అభ్యర్థిస్తున్నాము. రాజకీయం అంటే కోట్లు కూడబెట్టడం కాదు, కోట్లాది మంది ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం అని నిరూపించడానికి మాల్యాద్రికి (బ్యాలెట్ పత్రం వరుస నంబరు 23) ఓటు వేయండి. మీరు పేనాతో వ్రాసే ఒకే ఒక్క 1 అనే అక్షరం రాజకీయ లక్షణాలను మార్చే మహోద్యమంగా రూపొందడానికి మీ చేయూత అందించమని మరీ మరీ కోరుతున్నాము.

**రాజకీయాల సమూల క్షాళన కోరుకునే ప్రజాస్వామ్య ప్రియుల కూటమి**

## ఎంతో ఘనతరమైన ఉద్యమ చరిత్ర


+ తిరుపతిలో 10 వేల మందికి పైగా వుద్యోగులు స్వంత ఇళ్ల స్థలం సంపాదించుకోవడానికి మహోద్యమం
+ టిటిడి, ఎస్వీ యూనివర్శిటీ, పద్మావతి విశ్వవిద్యాలయాలకు చెందిన 5వేల మంది తాత్కాలిక వుద్యోగులు పర్మనెంట్ కావడానికి తోడ్పడిన ఆందోళన
+ వ్యవసాయ విద్యుత్ బకాయిల కోసం రైతుల పక్షంగా వుద్యమం
+ తిరుపతి ఆర్టీసి బస్టాండ్ చుట్టు ప్రక్కల ఇళ్లు, హోటళ్లు, వ్యాపార సంస్థలు నెలకొల్పుకుని జీవనం సాగిస్తున్న వేలాది మంది పౌరుల నుంచి వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 781 రద్దు కోసం అలజడి చేసి, విజయం సాధించి, అన్నివేల మందికి ఇళ్లు నిలబెట్టడం
+ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై దీర్ఘకాల వుద్యమం
+ 100 మందికి పైగా నిరుద్యోగులకు మునిసిపల్ కౌన్సిలర్ హోదాలో ఉపాధి చూపించిన అనుభవం
+ తాను మునిసిపల్ కౌన్సిలర్‌గా వున్న వార్డు ప్రాంతాన్ని ఊహించని స్థాయిలో అభివృద్ధి చేయడం వల్ల ఆ ప్రాంతంలో ఇళ్ల స్థలాల రేట్లు తతిమా నగరమంతటి కంటే మిన్నగా పెరిగి పోవడం

## సుదీర్ఘ రాజకీయానుభవం

మాల్యాద్రికి సుదీర్ఘ రాజకీయ అనుభవం వుంది. విద్యార్థి దశలోనే ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులైనారు. సిఐటియుకు కూడా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా కూడా పని చేశాడు. సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శిగా 14 సంవత్సరాల సుదీర్ఘ కాలం ప్రజాసేవ కార్యక్రమాలలో పాలు పంచుకున్నాడు.

## చదువులు కాచి వడబోసిన మేధావి

ఒకవైపు విద్యార్థి దశ నుంచి రాజకీయ వుద్యమాలు, ఆందోళనలలో పాలు పంచుకొంటూనే మరొక ప్రక్క ఉన్నత చదువులు చదవడం మాల్యాద్రి వ్యక్తిత్వ వైశిష్ట్యం. ఆయన ఎస్వీ యూనివర్శిటీలో ఎంఎ పోస్టు గ్రాడ్యుయేషన్ చేశారు. బిఎల్‌ఐఎస్‌సి పూర్తి చేశాడు. ప్రస్తుతం పిహెచ్‌డి చేస్తున్నాడు. అంత మేధావి కాబట్టే, డబ్ల్యుటివో హాంకాంగ్ డిక్లరేషన్ వల్ల భారతదేశంలోని వివిధ రంగాలలో ప్రజలకు జరగబోతున్న అపకారంపై లోతుగా అధ్యయనం చేసి, విశ్లేషణాత్మక వ్యాసాలు వ్రాశాడు. వాటిపై వివిధ స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన సదస్సులలో పాల్గొన్నాడు.



**జి.మాల్యాద్రి**

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి

### మాల్యాద్రి ప్రొఫైల్

| | | |
|---|---|---|
| పేరు | : | జి.మాల్యాద్రి ఎం.ఎ., బి.ఎల్.ఐ.ఎస్.సి., (పిహెచ్‌డి), తిరుపతి మునిసిపల్ ఫ్లోర్ లీడర్, పి.ఎఫ్.వింగ్ |
| తండ్రిపేరు | : | జి.చెంచురామునాయుడు |
| అడ్రస్ | : | డోర్ నెం.18-8-3/1, మధురానగర్, తిరుపతి - 517 501. |
| విద్యార్హతలు | : | 10వ తరగతి వరకు బ్రాహ్మణక్రాక - జలదంకి మండలం, నెల్లూరుజిల్లా. ఇంటర్: అల్లూరు, నెల్లూరుజిల్లా. బి.ఎ.: కావలి, నెల్లూరు జిల్లా, ఎంఎ: ఎస్వీ యూనివర్శిటీ, తిరుపతి. బి.ఎల్.ఐ.ఎస్.సి.: ఎస్వీ యూనివర్శిటీ, తిరుపతి, (పిహెచ్‌డి): ఎస్వీ యూనివర్శిటీ, తిరుపతి. |
| భార్య | : | డా॥ కె.స్రవంతి, ఎంబిబిఎస్., మెడికల్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ హాస్పిటల్ |
| మామగారు | : | కోళ్ల పుల్లయ్య గారు, ఒంగోలు టౌన్, ప్రిన్సిపాల్ (రిటైర్డ్), గవర్నమెంటు డిగ్రీ కాలేజి. |
| బావమరిది | : | డా॥కె.నాగేశ్వరరావు, ఎం.ఎస్., భారతి నర్సింగ్ హోమ్, ఒంగోలు. |
| బంధువులు | : | డా॥ బందారు రవీంద్ర, ఎం.డి., S/o బందారు రత్నా సభాపతి గారు, మాజీ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్. |
| నిర్వహించిన పదవులు | : | వైస్ ప్రెసిడెంట్: ఎస్.ఎఫ్.ఐ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ. వైస్ ప్రెసిడెంట్: సి.ఐ.టి.యు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మరియు నేషనల్ కౌన్సిల్ మెంబర్. సెక్రటరీ : సి.పి.ఐ(ఎం), చిత్తూరు జిల్లా కమిటీ 1983-1997 |
| ప్రస్తుత హోదా | : | లోక్‌సత్తా పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్. |

**బ్యాలెట్ పేపరు వరుస సంఖ్య 23**

**పోలింగ్ తేది 17.03.2007**

# సమాజ సేవకు చిరు అవకాశమివ్వండి

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజక వర్గం నుంచి (బ్యాలెట్ పత్రంలో వరుస నంబరు 22) పోటీ చేస్తున్న నాకు విద్యావంతులందరూ తమ అమూల్యమైన ఓటు ఇచ్చి గెలిపించవలసిందిగా కోరుతున్నాను. పదవుల కోసం నేనీ పోటీలోకి రావడం లేదు. రాజకీయ లబ్ధి కోసం రంగంలో నిలవలేదు. సమాజానికి సేవ చేసే అవకాశంగా ఈ శాసనమండలి సభ్యత్వాన్ని వినియోగించుకునే లక్ష్యంతోనే మీ ముందుకు వస్తున్నాను. కేవలం పదవి వస్తేనే సామాజిక సేవ అనే వాడిని కాను నేను. చిన్ననాటి నుంచి సామాజిక స్పృహతో ప్రభావితమైన జీవితం నాది. ఉపాధ్యాయ ఉద్యమం నిర్మాత స్వర్గీయ కటారి తిరుపాల్ పెంపకంలో పెరిగినవాడిని నేను. ఉపాధ్యాయ ఉద్యమం కోసం యవ్వన దశలోనే చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి, తన జీవితాన్ని వుద్యమానికి అంకితం చేసిన త్యాగశీలి కటారి తిరుపాల్ గారు. ఉపాధ్యాయ ఉద్యమంలో రాష్ట్ర ఖ్యాతినార్జించిన ఆయనే నాకు మార్గదర్శి. ఆయన పెంపకం నాలో చిన్ననాటి నుంచి సామాజిక స్పృహ రగిల్చింది. సామాజిక పరిణామాల మంచి చెడులను విశ్లేషించి, సరైన మార్గంలో నడవాలనే మార్గదర్శకత్వం వహించింది. ఆ ప్రేరణతోనే విద్యార్థి దశ నుంచి ఎన్నో వుద్యమాలలో పాలు పంచుకున్నాను. ఎస్ఎఫ్ఐ సంస్థలో చురుకుగా పనిచేశాను. వైద్య వృత్తి చేపట్టిన తర్వాత కూడా నెల్లూరులో సమతా నర్సింగ్ హోమ్ స్థాపించి గత ఇరవై సంవత్సరాలుగా పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవ చేస్తున్నాను. నా అర్ధాంగి కూడా ఈ సేవా కార్యకలాపంలో మనస్ఫూర్తిగా కలిసి పనిచేయడం మా కుటుంబ సేవా దృక్పథానికి ఒక చిన్న రుజువు. మా సోదరుడు కృష్ణ స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ వ్యవస్థాపకుడు. మరొక సోదరుడు మాదాల వెంకటేశ్వర్లు నెల్లూరు నగరానికి డిప్యూటీ మేయర్. నా తండ్రి మాదాల గురవయ్య ప్రకాశం జిల్లా కనిగిరి సమీపంలోని కాశీపురం సర్పంచ్. అదే మా స్వగ్రామం. మాది పేద రైతు కుటుంబం. ఎంతో కష్టించి ఉన్నత విద్య అభ్యసించి వైద్య వృత్తిలో స్థిరపడిన వాడిని నేను. వైద్య రంగంలో కూడా సేవాభావనను విస్తరింప చేయడం కోసం నెల్లూరు జిల్లా ఐఎంఎ కార్యదర్శిగా కృషి చేశాను. ఐఎంఎ కార్యదర్శిగా నేను చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఉత్తమ ఐఎంఎ కార్యదర్శి అవార్డులు అందుకోవడం జరిగింది.

ఈ నేపథ్యం వల్లనే నేను శాసనమండలి సభ్యత్వం ద్వారా సమాజానికి మరింత విస్తృత స్థాయిలో సేవ చేయాలనే అభిలాషతో ఈ ఎన్నికల రంగంలో ప్రవేశించాను. పేదరికంతో బాధపడేవారికి, మధ్యతరగతి ప్రజానీకానికి విద్య ఎంత అవసరమో నాకు తెలుసు; కానీ అది ఎంతగా అందని ద్రాక్షగా మారిపోతున్నదీ నాకు తెలుసు. అందువల్ల శాసనమండలి సభ్యత్వం ద్వారా అందరికీ విద్య, వైద్య సౌకర్యాలు అందేటట్లు చూడడానికి నేను అహోరాత్రులు కృషి చేస్తానని మనవి చేస్తున్నాను. ప్రభుత్వాలను ఒప్పించి, శాసనమండలి వేదిక మీద నుంచి అన్ని పాలక వర్గాలను చైతన్యపరచి ఈ రెండు రంగాలలో పేదలకు జరగవలసిన సామాజిక న్యాయాన్ని సాధిస్తానని హామీ ఇస్తున్నాను. అందుకోసమే నాకు ఓటు వేయమని అభ్యర్థిస్తున్నాను.



డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు
ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి

## బ్యాలెట్ పేపరు వరుస సంఖ్య 22



ప్రచారంలో డాక్టర్ మాదాల వెంకటేశ్వర రావు

### నా లక్ష్యాలు...

- సమసమాజ నిర్మాణం, సామాజిక న్యాయం
- విద్యా వైద్యాలను అందరికీ అందుబాటులోకి తేవడం
- నిరుద్యోగ పట్టభద్రులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ భృతి
- మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత పెంచడం

### నేను చేసిన సామాజిక సేవ

- నెల్లూరు పరిసర ప్రాంతాలలో 50 ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ
- బాలాజీనగర్‌లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు బాధితులకు వంట పాత్రలు అందించడం
- చికున్ గున్యా, డెంగ్యూ వ్యాధులపై ప్రజలకు అవగాహనా సదస్సులు నిర్వహించడం
- స్త్రీల మానసిక సమస్యలపై అవగాహనా సదస్సులు నిర్వహించడం
- సామాన్య జనంలో ఆరోగ్య అవగాహనకు కరపత్రాలు పంచి పెట్టడం

### నేను చేస్తున్న విద్యా, వైద్య సేవ

- డాక్టర్ సుజాతమ్మ, డాక్టర్ వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మునిసిపల్ పాఠశాలలలో చదివే విద్యార్థులలో పదవ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఆర్థిక సహాయం
- ప్రతిభావంతులైన విద్యార్థులకు కటారి తిరుపాల్ మెమోరియల్ అవార్డు బహూకరణ
- తెలివితేటలు వుండి ఆర్థిక కారణాల వల్ల ఉన్నత విద్య చదవలేని పేద విద్యార్థులను మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీలలో చేర్పించి ఆర్థిక సహాయం చేయడం
- అనాధ పిల్లలకు ఉచిత వైద్యం
- జైలులో ఖైదీలకు ఉచిత మెడికల్ క్యాంప్‌ల నిర్వహణ

### నన్ను బలపరుస్తున్న సంస్థలు

బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఎ)
స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయు)
బిసి టీచర్స్ అసోసియేషన్
అంబేద్కర్ ధర్మ పోరాట సమితి
సేవా స్తంభ
బిసి వెల్ఫేర్ అసోసియేషన్
93 బిసి కులాల ఐక్యవేదిక
అఖిల భారత యాదవ మహాసభ

బ్యాలెట్ పేపరు వరుస సంఖ్య 22

పోలింగ్ తేది 17.03.2007

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06



బ్యాలెట్ పేపరు వరుస సంఖ్య 5

# శంకులో పోస్తేనే తీర్థమవుతుంది తగిన వాడికి ఓటిస్తేనే ఫలితముంటుంది



**ఆమంచర్ల శంకరనారాయణ గారు**

**ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి**

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా (బ్యాలెట్ పత్రంలో వరుస నంబరు 5) పోటీ చేస్తున్న ఆమంచర్ల శంకరనారాయణ ఉన్నత విద్యావంతుడే కాక ఉత్తమ సంస్కారవంతుడు కూడా. యాభై ఏళ్లక్రితం నెల్లూరు జిల్లా రాజకీయాలకు ఆదర్శవంతమైన నాయకత్వం అందించిన ఆమంచర్ల కుటుంబ నేపథ్యం కల్గినవాడు. ఇటు రచనా పాటవం, అటు వాక్చాతుర్యం కల్గినవాడు కాబట్టి, ఏ అంశాన్ని అయినా సునిశితంగా విశ్లేషించి, లోటుపాట్లు తరచి చూసి, నిజాలను నిగ్గు తీయగలడు కాబట్టి, శాసనమండలిలో ఆదర్శ ప్రాయమైన సభ్యుడిగా రాణించే అర్హత కల్గిన వాడు.

పట్టభద్రులంటే మేధావులని అర్థం. మేధావులకు చెందిన సభకు మేధావులే ఓటు వేయాలి. మేధావిగా వున్న వాడినే ఎంపిక చేయాలి. శంకులో పోస్తేనే తీర్థమౌతుంది. తగిన వాడిని ఎన్నుకొన్నప్పుడే వేసే ఓటుకు ఫలితం వుంటుంది. శాసనమండలిలో పట్టభద్రుల ప్రతినిధిగా ఎంపిక కావడానికి అన్ని విధాలా అర్హతలు కల్గినవాడు ఆమంచర్ల శంకరనారాయణ. ప్రతి విద్యావంతుడు, అదిగో ఆయన మా ప్రతినిధి అని చెప్పుకుని గర్వపడే రీతిలో శాసనమండలిలో మన తరపున వ్యవహరించగలడు కాబట్టే, ఆయనకు ఓటు చేయమని అభ్యర్థిస్తున్నాము.

### నేనెవరు...

- హైస్కూల్ నుంచి లా పట్టా వరకు నెల్లూరు లోని విఆర్ విద్యాసంస్థలలోనే చదివాను
- లా పట్టభద్రుడిగా, చార్టెడ్ అకౌంటెంట్‌గా ప్రాక్టీసు చేస్తున్నాను.
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ అధ్యక్షుడిగా నెల్లూరు బ్రాంచి అధ్యక్షుడిగా వున్నాను
- 1975–77 మధ్య అంటే ఎమర్జెన్సీ కాలంలో స్టూడెంట్ కమిటీ స్టేట్ మెంబర్‌గా పనిచేశాను
- ట్యాక్స్, బార్ ఆడిటర్ల సంఘ అధ్యక్షుడిగా పనిచేశాను
- పదేళ్లకు పైన నెల్లూరు జిల్లా ఎబివిపి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించాను
- బిజెపి చార్టెడ్ అకౌంటెంట్స్ సెల్ నేషనల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించాను
- బిజెపి జిల్లా కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా వివిధ హోదాలలో సేవ చేశాను

**బ్యాలెట్ పత్రంలోని 5 వరుస నంబరుకు 1వ ప్రాధాన్యతా ఓటు వేసి,** గెలిపించవలసిందిగా వేడుకొంటున్నాము. పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఎన్నికలలో, రాజకీయాలకంటే నీతి నిజాయితీలే ముఖ్యం. చట్టాలను నిశితంగా విశ్లేషించగల మేథోశక్తి, ప్రజా సంబంధిత అంశాలపై అవగాహన అవసరం. అవి రెండూ ఆమంచర్ల శంకర నారాయణలో పుష్కలంగా వున్నాయి కాబట్టి, ఆయనకు మీరు వేసే ప్రతి ఓటు మీ ప్రతిష్టను పెంచేదిగా వుంటుందని హామీ ఇస్తున్నాము.

**- ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం విద్యావంతుల మండలి.**

### నాకే ఎందుకు ఓటు వేయాలి...

- విద్యార్థి దశ నుంచి ఎన్నో ప్రజా సంబంధిత వుద్యమాలలో పాల్గొని, ప్రజలతో దగ్గరగా మసలే అనుభవం వుంది కాబట్టి...
- చరిత్ర ప్రసిద్ధి చెందిన విఆర్ కళాశాలను పెత్తందారుల గుప్పెటలో నుంచి విముక్తి చేయడానికి ఎన్నో ప్రలోభాలు, ఒత్తిడులు తట్టుకుని, రాజీలేని పోరాటం చేసి, ప్రజా వుద్యమాలలో నీతి నిజాయితీలతో మెలిగేవాడిగా రుజువు చేసుకున్నాను కాబట్టి...
- లా పట్టభద్రుడిగా, చార్టెడ్ అకౌంటెంట్‌గా, ట్యాక్స్‌బార్ అసోసియేషన్, సిఏ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నో వాణిజ్య సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అవగాహన వుంది కాబట్టి...
- ధన గర్వం, అధికార దురహంకారాలను ప్రతిఘటించి, సంస్కారవంతమైన రాజకీయాలను పాటిస్తాను కాబట్టి...
- చేపట్టిన ఏ అంశంపైన అయినా తుది వరకు పోరాడే పట్టుదల, మధ్యలో ఎదురయ్యే అవాంతరాలకు జంకని ధైర్యం, దృఢ సంకల్పం కల్గిన వాడిగా పలుమార్లు రుజువు చేసుకున్నాను కాబట్టి...
- శాసనమండలిలో మేధావుల వాణి విన్పించడానికి సరైన వాడిని కాబట్టి...

### నాకు ఓటిస్తే...

- రాజకీయాలలో మేధావుల పాత్రకు వన్నె తెస్తాను
- పట్టభద్రుల ప్రతిష్ట పెంచే రీతిలో నడుచుకొంటాను
- ప్రభుత్వ కుయుక్తులు ప్రతిఘటించి, ప్రభుత్వ, ఎయిడెడ్ రంగంలోని కళాశాలల ప్రాభవం క్షీణించకుండా రక్షిస్తాను
- నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో వృత్తిపరమైన కోర్సుల ప్రాధాన్యతగా కొత్త విశ్వవిద్యాలయాల స్థాపనకు కృషి చేస్తాను
- నైతిక విలువలు, నిజాయితీతో కూడిన ప్రజాజీవితం గడుపుతానని హామీ ఇస్తున్నాను
- హైదరాబాదుకు మాత్రమే పరిమితమైన ఐటి, మేనేజ్‌మెంట్, సర్వీసు పరిశ్రమలను ఈ ప్రాంతంలో కూడా నెలకొల్పేందుకు పారిశ్రామికులను ఒప్పించి, విద్యావంతుల ఉపాధి అవకాశాల పెంపుకు కష్ట పడతాను
- ప్రొఫెషనల్స్, పెన్షనర్ల సమస్యలను శాసనమండలి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుక వెళ్తాను

బ్యాలెట్ పేపరు వరుస సంఖ్య 5

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.